మద్రాసు రేసులు
1946-47
జనవరి మీటింగు
25-1-47 శనివారము
న్యూ బెంట్ గ్రాంటు
మెమోరియల్ కప్

ఆంధ్రపత్రిక.

ఆరోగ్యమందిరము
నిర్కసుమైదానము
గవర్నరుపేట, బెజవాడ.
ఇచ్చట రోగులనినమించుటకువసతిగలదు.
శ్రీ-విషగ్రస్త డా॥ ఆచంట లక్ష్మీపతిగారు
మద్రాసునుంచివచ్చి జనవరినెల 26 మొదలు
31వ తేదీవరకు బెజవాడలోనుండి రోగులను
పరీక్షించి సలహానిచ్చెదరు.
బెజవాడ, 17-1-47. } సర్వాధికారి, ఆరోగ్యమందిరము.

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 TUESDAY 21st JANUARY 1947 No 247 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao.

'ప్రజాపరిషత్తుప్రాతినిధ్య విరహితసంస్థ అనడం సత్యవిరుద్ధం'

జిన్నాగారిని ఎన్ని పర్యాయములు కలుసుకొన్నా పర్యవసానం శూన్యమే అయిందనిగాంధిజీ



టల్‌బోరో, (నవఖాళీ) జనవరి 19: గాంధీమహాత్ముడు బదల్కోట గ్రామము నుంచి బయలుదేరి ఈ రోజు ఉదయము ఇక్కడికి చేరినాడు. ఇక్కడినుంచి రేపటినాడు శిరోధిగ్రామమును గాంధీజీ చేరుతాడు. ఆ శిరోధిగ్రామము ఇక్కడికి మూడు మైళ్ల దూరాన ఉంది. ఆ గ్రామములో సేవాగ్రామ ఆశ్రమవాసి శ్రీమతి అంతిన్ సలాం అనే ఆమె ఇప్పటికి మూడు వారాలనుంచి ఉపవాసము చేస్తూంది. ఆమెను చూచి మాట్లాడవలెననే ఉద్దేశముతో గాంధీజీ మూడవరోజు సోమవారమునుంచి ఆదివారానికి మార్చుకొన్నాడు. ఈ రోజు ఆదివారము. అందువల్ల గాంధీజీ ఈ రోజున మౌనముతో ఉండవలసినాడు.

గాంధీజీ బదల్కోట గ్రామములో ఈ రోజు ఉదయము ఏడు గంటలున్నరకు బయలుదేరినాడు. అక్కడినుంచి ఇక్కడికి రెండున్నరమయిల్లు దూరము. ఈ రెండుమయిళ్లున్నర దూరమును గాంధీజీ పెద్దయి నిముషాలలో నడిచినాడు. మార్గమధ్యములో ఒక పాఠశాల దగ్గిర గాంధీజీ కొంచెము సేపు ఆగినాడు. అక్కడ మహిళల చిన్నపిల్లలు - (ఆడపిల్లలు) ఖురాన్ చదవడము చూచినాడు. ఆ చిన్నపిల్లలు ఖురాన్ చదువుతున్నందుకు గాంధీమహాత్ముడు చాలా సంతోషపడి పదినిముషాల

(2-వ పేజీ చూడుడు)

బ్రిటిష్ టోరీలప్రచారాన్ని ఖండిస్తూ పరిషత్తుసభలో రాజెన్‌బాబు ప్రకటన

మే 16-వ తేదీ ప్రకటనలో పదాలసవరణలపై వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 20: రాజ్యాంగపరిషత్తు రెండవ సమావేశము నేడు 11 గంటలకు పార్లమెంటుహౌసులో డా॥ రాజేంద్రప్రసాద్‌గారి అధ్యక్షతను సమావేశమైనది. డిసెంబరులో చర్చిలు, వైకౌంటు సైమన్‌గారలు రాజ్యాంగపరిషత్తు హిందూ సంస్థ అని గానించిన ఆరోపణలకు డా॥ రాజేంద్రప్రసాద్‌గారు సమాధానమిచ్చుచూ 296 మంది సభ్యులలోనూ, 20 మంది ప్రభుత్వ సమావేశములకు హాజరైనారనిరి. అందుగల 160 హిందువులలోనూ 150 మంది హిందువులునూ, 33 గురు సమ్మిశ్రజాతుల ప్రతినిధులలోనూ 30 మంది సిక్కులలోనూ 7 గురు క్రైస్తవులలోనూ ఆర్గురునూ పెద్ద ప్రాంతాల ప్రతినిధులు 5 గురునూ ముగురు ఆంగ్లో ఇండియన్లునూ, ముగ్గురు పార్సీలునూ 80 మంది ముస్లిములలోనూ 4 గురు ముస్లిములునూ వచ్చిరి. ముస్లింలీగు వారు రాకపోవుట ప్రధానమైన విషయమనియూ, అది చిత్యమనియూ డా॥



రాజేంద్రప్రసాదుగారు చెప్పిరి. ఈ అంకెలాల్లు లీగుమినహా భారతదేశమందలి ప్రతికులమువారునూ ఏపార్టీకి చెందినవారైననూ అసెంబ్లీలో ప్రాతినిధ్యమునకలిగి హాజరై యుండిరనియు, అట్టిరీతి ఈ పరిషత్తు భారతదేశములోని ప్రధానమైన ఒక్కమత ప్రతినిధులనే కలిగియున్నదని గాని హిందూసంస్థ అనిగాని సవర్ణహిందూ సంస్థ అని గాని ఆరోపించుట దుశ్చేష్టితమనియు, సత్యదూరమనియూ రాజేంద్రప్రసాద్‌గారు అనిరి.

డా॥ రాజేంద్రప్రసాదుగారు అమాత్యత్రయము వారి ప్రకటనలో 20వ పేజ్ఞనకు సంబంధించిన వచ్చిన మాటల మీమాంసను గూర్చి మరొక్క ప్రకటన చేయుచూ ఇక్కడ పడిన అచ్చు ప్రతి సరిగానే ఉన్నదనియూ, పార్లమెంటు ఎదుట పెట్టిన ప్రతి పాఠములో కొద్ది మాటలను అనూత్యులే మార్చినట్లు తేలినదనియూ, ఇది అంత పట్టించుకోవలసిన అవసరము కాదనియూ చెప్పిరి.

అనంతరము లీఫ్లిష్ సత్యనారాయణ సింహగారు సాంధ్య సంఘసభ్యుల నియామకమునుగూర్చి ఒక తీర్మానమును ప్రతిపాదించిరి.

రాజెన్‌బాబు ప్రకటన వివరాలు

ఒకే ఒక ప్రధాన భారతీయవర్గానికి మాత్రమే ప్రస్తుత రాజ్యాంగపరిషత్తు ప్రాతినిధ్యం వహిస్తోందని, అది కేవలం హిందూ లేక సవర్ణ హిందూసంస్థయని, ఆరోపిస్తూ యిటీవల బ్రిటిషు పార్లమెంటు సభలో వెలిబుచ్చబడిన అభిప్రాయాలను ఖండిస్తూ, బాబు రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ పరిషత్తును గురించి యిలా ఒక ప్రకటన చేశాడు.

భారతదేశంలో ప్రచురింపబడ్డ మే 16 అమాత్యత్రయ ప్రకటనకు, రాజ్యాంగ పరిషత్తు కార్యాలయం సభ్యులకు పంపిన అమాత్యత్రయ ప్రకటన ప్రతులకు మధ్య కొన్ని పాఠభేదాలున్నాయనే విషయాన్ని ఉదహరించి చెబుతూ, యీ భేదాలు అంతగా గణించదగినవిగావని రాజేంద్రబాబు అన్నాడు.

"గత డిసెంబరుమాసంలో భారత సమస్యపై, ప్రభువుల సభలోను, కామన్సు సభలోను జరిగిన చర్చల సందర్భంలో భారతరాజ్యాంగ పరిషత్తుకు సర్వభారత ప్రజాప్రాతినిధ్యం లేదని నూటిస్తూ కొందరు సభ్యులు కొన్ని ప్రకటనలు చేశారు. ఈస్థాయిలో మాట్లాడిన ప్రముఖులలో ముఖ్యులు, మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ వైకౌంట్ సైమన్‌గారలు రాజ్యాంగపరిషత్తు కడచిన సమావేశ సందర్భంలోనే యీ ప్రకటనలు చేయబడ్డాయి. అప్పుడు సమావేశమైన రాజ్యాంగ పరిషత్తు ఒకే ఒక భారత ప్రజాప్రతినిధికి ప్రాతినిధ్యం వహిస్తోందని చర్చిల్ అన్నాడు. వైకౌంట్ సైమన్ యీ విషయాన్ని యింకా కొంచెం స్పష్టీకరిస్తూ, యీ పరిషత్తు కేవలం హిందూ సంస్థయేనని అన్నాడు. అంతటితో ఆగక "న్యూఢిల్లీలో యిప్పుడు సమావేశమైన ఈ సవర్ణహిందూ పరిషత్తు, తాము ప్రతిపాదించిన రాజ్యాంగ పరిషత్తేనని ప్రభుత్వం భావించుట కేమైనా ఆధారముందా?" అని ఆయన ప్రశ్నించాడు.

సమధిక బాధ్యతాయుతమైన పదవులలోనే యీ ప్రముఖ తీరువులు ఉన్నారు. దీర్ఘకాలంనుంచి భారతదేశంతో పీరికి సన్నిహితసంబంధం ఉండిఉన్నది. భారతస్వరాజ్యోద్యమాలలో వీరు చిరపరిచితులే. ప్రస్తుత రాజకీయ వివాదాలు సమసిపోయి వారివారి అభిప్రాయాలు లేలా ఉన్నప్పటికీ, యథార్థ పరిస్థితులకు భిన్నంగా ఎలాంటి ప్రకటనలను చేయడని యివ్వకి, బుద్ధిపూర్వకంగా మోసానికి తలపెట్టి తప్పుడుతర్కాలు తీయురని నా దృఢవిశ్వాసం.

ఈ కారణంచేతనే, యీ సందర్భంలో, యథార్థపరిస్థితులను వారికి చాటిచెప్పవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. రాజ్యాంగ పరిషత్ప్రాతినిధ్యం సమావేశంలో పాల్గొనవలసిన 296 మంది సభ్యులలో, 210 మంది సభ్యులు హాజరైనారు.

(2వ పేజీ చూడుడు)

'దేశవిభజనసాధ్యమూ, శ్రేయస్కరమూ కాదని సర్. రాధాకృష్ణన్ హెచ్చరిక

రాజ్యాంగపరిషత్తులక్ష్యనిర్వచనతీర్మానంపైచర్చ

న్యూఢిల్లీ, జనవరి 20: బ్రిటిషు కామన్సుసభలో రాజ్యాంగ పరిషత్తు ప్రాతినిధ్యాన్ని శంకిస్తూ కొందరు సభ్యులుచేసిన ప్రసంగాలకు సమాధానంగా రాజెన్‌బాబు ప్రకటన చేసిన తరువాత పరిషత్తు లక్ష్యనిర్వచన తీర్మానంపై చర్చప్రారంభమైంది.

సర్ రాధాకృష్ణ పండితులు చర్చను ప్రారంభిస్తూ రాజ్యాంగ పరిషత్తుయొక్క లక్ష్యములు, ఉద్దేశ్యములనూ గూర్చి కొన్ని దురభిప్రాయములుండుట వల్ల సభవారి లక్ష్యముల వివరించుట అగత్యమనిరి. అమెరికా, ఫ్రాన్సు, రష్యాలు విప్లవమార్గమున స్వరాజ్యమును సాధించినవనియు, మనము, మృదు ప్రశాంత మార్గమున మతకుల వివక్షతలేకుండా సర్వులకు వారి వారి అవసరముల గమనించి రాజ్యాంగమును ఈ పరిషత్తులో వ్రాయుటకు పూనుకున్నామనిరి. పూర్ణ స్వరాజ్యమూ, అధినివేశమూ, అను సమస్యపై ప్రస్తావించుచూ బ్రిటిషు రాజ్యాంగమును నుండి భారతదేశము విడిపోయిననూ వర్తక, వాణిజ్య, సాహిత్య సంబంధములు నిలుపుకొనుటకు బ్రిటను భారతదేశములకు శక్తిమార్గములున్నవనిరి. భారతదేశమునందు శాంతి, సామరస్యము వెలసి పరదేశ సంబంధములు పరిణమించు భారము బ్రిటనుపైనే ఉన్నదనిరి.

ప్రపంచమంతటా ఏకీకరణ పథము పోవుచుండగా భారతదేశమును విభజించుట ఆరోగ్యమనియూ, బలమైన కేంద్రమును ఉండుట రాష్ట్రీయ స్వాతంత్ర్యమునకు భంగము కానివరకు మేదనిరాధాకృష్ణ పండితుడు చెప్పెను. వర్గీకరణ విషయమై చాలా చేటి చిన్నదనియు, అల్పసంఖ్యాకవర్గముల హక్కులకు భంగము లేయకుండా రాజ్యాంగము తయారు చెయ్యబడుననియు, ఈ రాజ్యాంగము తయారై, బ్రిటను ఆమోదించినచో చరిత్రలో అద్వితీయ సంఘటనకాగలదనియు లేనిచో అత్యర్థమైన ద్రోహము కొనలదనియు బాహాటముగా పలికిరి.

శ్రీమతి విజయలక్ష్మి భారత స్వరాజ్యము అంతర్జాతీయ సంబంధములు తెలుపుచూ తీర్మానమును బలపరచుచు ఉపన్యసించెను. ప్రపంచములు భిన్నభిన్న వర్గములై కొట్లాడుకొనుచున్నపనియు, భారతదేశము ఆసియా రాజ్యములచేరదీసి నాయకత్వము వహించుటకుముందు తమయొక్క ఆర్థిక రాజకీయ, సాంఘికదార్శనికతను చేసుకొనవలెను. అనంతరము కొత్తరాజ్యములతో చేతులుకలిపి సామ్రాజ్య రాజ్యముల సవాలు చేయవచ్చునని.

శ్రీ ఎన్. వి. గాడ్గిల్, ప్రొ. ఎన్. జి. రంగా, పి. కె. సేన్, ఎన్. గోపాలస్వామి నారాయణలాల్, అలఘు రాయశాస్త్రిగారలు తీర్మానమును బలపరచుచూ ఉపన్యాసములు చేసిరి.

ఆంధ్రుల ప్రత్యేకరాష్ట్రవాంఛను పరిషత్తు గుర్తిస్తుందనే ఆశిస్తున్నాను'

తెలుగువారికోరికన్యాయమైనది, సవ్యమైనదీ అని ఆచార్య నరేంద్రదేవ్ ఉద్ఘాటన

కాశీ, జనవరి 19: "రాష్ట్రముల పునర్నిర్మాణం సంస్కృతి, భాషలను అనుసరించి జరిగినప్పుడే స్వయంనిర్ణయ సూత్రాన్ని మనం వర్తింప చేయవచ్చును. మద్రాసు రాష్ట్రంనుండి విడదీసి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము స్థాపన కావాలన్న తెలుగువారి కోరిక నేటిది గాదు. ఎంత కాలంగానో ఆంధ్రులు తమకు ప్రత్యేకరాష్ట్రం కావాలని ఆందోళన చేస్తున్నారు. కాంగ్రెస్‌కూడా ఆ కోరికను గుర్తించింది. ఆ కోరిక న్యాయసమ్మతమైనది, ధర్మబద్ధమైనదేగాక, ఆంధ్రుల అభివృద్ధికి ఆ కోర్కె ఈడేరటం అత్యంతావశ్యకం" అని కాంగ్రెస్ కార్యవర్గం మాజీ సభ్యుడు, ప్రముఖ కాంగ్రెస్‌నాయకుడు ఆచార్య నరేంద్రదేవ్ గారు ప్రకటించారు

కాశీ విశ్వవిద్యాలయ ఆంధ్రవిద్యార్థి సంఘంవారు ఇవాళ ఆంధ్ర దీక్షాదినం జరిపారు. ఆ సభకు పంపిన సందేశంలో నరేంద్రదేవ్‌గారు పైవిధంగా చెప్పి ఆంధ్రుల ప్రత్యేకరాష్ట్ర వాంఛయెడల తమకు ప్రత్యేక సానుభూతి ఉన్నదని తెలియజేశారు.

నరేంద్రదేవ్ గారు తమ సందేశం ముగిస్తూ ఈవిధంగా చెప్పారు. "ఆంధ్రులు తమ నవ్యమైనట్టి జీవితాన్ని గడుపుకునేందుకు పాకులాడుతున్నారు. రాజ్యాంగపరిషత్తువారు ఈ న్యాయమైన పాకులాట గుర్తిస్తారనే ఆశిస్తున్నాను."

ఆంధ్రమహాసభ మాజీ అధ్యక్షులు విజయనగరం మహారాజ్ కుమార్‌గారుకూడా ఒక సందేశం పంపించారు. ఆంధ్రులు సంస్కృతి, జాగరిత అతి ప్రాచీనమైనదని, ఆకారణంగా మూడుకోట్లఆంధ్రులు ప్రత్యేకరాష్ట్రానికి అన్నివిధాలా అర్హులనీ, ఆంధ్రుల దేశభక్తి, అభిమానం, ఒక విధమైన సంప్రదాయబద్ధంగా ఉంటున్న కాత్యాదృష్టి రాష్ట్రం ఇంకరకూ ఏర్పాటుకాకపోవడానికి కారణం లేనీ, ఆంధ్రులందరూ కేవలం సద్రలేని, ఒకే కంఠంతో తమ రాష్ట్రవాంఛను ప్రకటించి రాష్ట్రాన్ని పొందాలనీ పేర్కొన్నారు.

సభకు శ్రీ కోటంరాజు రామారావుగారు అధ్యక్షత వహించారు.

ఆంధ్రరాష్ట్రదినోత్సవం

తెన్నేటి విశ్వనాథంగారి ప్రసంగం

చెన్నపురి, జనవరి 19: ఆంధ్రరాష్ట్ర దినోత్సవము సందర్భంలో నేడు ఆంధ్ర వాణిజ్యసభ ఆధ్వర్యాన నాలుగుచోటులలో బహిరంగసభ జరిగింది. మద్రాసు ప్రభుత్వపు ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు అధ్యక్షత వహించారు.

బహిరంగసభలో ఈక్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది:

"రాజ్యాంగపట్టు నిర్మాణంతోపాటు, భారతదేశాన్ని భాషాప్రయుక్త రాష్ట్రాలుగా పునర్విభజన చెయ్యడానికి రాజ్యాంగపరిషత్తు వెంటనే తగుచర్య తీసుకోవాలనీ, ముఖ్యంగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికై రాజ్యాంగపరిషత్తు వెంటనే ఏర్పాటుచెయ్యాలనీ ఈసభవారి అభిప్రాయం"

ఈ తీర్మానం రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్, రాజ్యాంగ పరిషత్సభ్యులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్‌పటేల్, డా॥ కట్టాభి, శ్రీటంగుటూరి ప్రకాశం, పంతులుగారకు టెలిఫోన్ ద్వారా వెంటనే తెలియజేయబడుతుందనీ, రాజ్యాంగ పరిషత్ సభ్యులందరికీ తీర్మానాలను వివరాలు సభికులద్వారా తెలియపరచబడుతుందనీ ఆంధ్రవాణిజ్యసభ ఆధ్యక్షులు శ్రీ ఎతిరాజులు సెట్టిగారు సభలో చెప్పిరి.

విశ్వనాథంగారి ప్రసంగం

మొన్న మొన్నటివరకూ ఆంధ్రరాష్ట్ర ఉద్యమంలో తీవ్రంగా కృషిచేసి, ప్రభుత్వ మంత్రులు కాగానే ప్రకాశం మొదలైన తెలుగువారు ఉద్యమానికి నీళ్లు వదిలారనీ, దేశభక్తులుకోరిన దుష్ప్రచారాన్ని శ్రీ విశ్వనాథంగారు ఖండించారు. మద్రాసులో కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పడిన తరవాత కొందరు ఆంధ్రప్రముఖులు ఆంధ్రరాష్ట్ర విషయమై ఒక విషయ పరిశీలక సంఘాన్ని నియమించవలసిందని కోరుతూ ప్రధాని ప్రకాశంగారికి ఒక నివేదిక సమర్పించారట. ఈ నివేదికను ప్రకాశంగారు నిరాకరించినందువల్ల రాష్ట్ర నిర్మాణానికి వారు ముఖ్యులుగా లేని కొందరు ప్రచారం చేశారు. కాని జనాభా, ఆర్థిక పరిస్థితి మొదలైన విషయాలను పరిశీలించేందుకు ఒక సంఘం అవసరం లేదనీ భారతదేశ స్వాతంత్ర్యం రూపిగానే ఆంధ్రరాష్ట్ర నిర్మా

(2 వ పేజీ చూడుడు)

బ్రిటన్-రష్యా సైనికసహాయ ఒడంబడికరద్దుకాలేదు

లండన్, జనవరి 19: ఇంగ్లండు రష్యాలు లోగడ చేసుకున్న సైనికసహాయ ఒడంబడిక రద్దుఅయిందనిగాని, దానితో ఇకమీదట పని తీరిపోయిందనిగాని తాము భావించడంలేదని జనరలిస్మో స్టాలిన్‌కు స్పష్టీకరించ వలసిందిగా బ్రిటిషు ప్రభుత్వము మాస్కోలోఉన్న తన బాధ్యతగల పరిమాన్ పీటర్సన్‌కు ఉత్తరు వచ్చినట్లు విదేశాంగ కార్యాలయం నేటిరాత్రి ప్రకటించింది.

కమ్యూనిస్టు పత్రిక యైన ప్రవదాలో జనవరి 15వ తేదీన ప్రచురించబడిన ఒకవ్యాసానికి సమాధానంగా ఈ ప్రకటన చేయబడినది. ఈ పత్రికలో పడే వ్యాసాలకుగాని వ్యాఖ్యానాలకుగాని విదేశాంగ కార్యాలయం అధికారికత్వ సమాధానాలిచ్చేదం చాలా అరుదు. విదేశాంగ కార్యాలయం నేటిరాత్రి చేసిన ప్రకటనలో ఇలాఉన్నది: ప్రవదాలో జనవరి 15వ తేదీన ప్రకటించబడిన ఒక వ్యాసం బ్రిటిషు ప్రభుత్వానికి చాలా ఆశ్చర్యవిస్మయం కలిగించినది.

మి. రా. క్యారస్ట ఏర్పాటయి ఉన్నందున, ఇంగ్లాండు రష్యాలు లోగడ చేసుకున్న పరస్పర మిలిటరీ సహాయ ఒడంబడిక ఇకమీదట వర్తించదని లండన్లో భావించబడుతున్నట్లు ఈ వ్యాసంలో అపార్థ స్ఫోరకమైన ఒక సూచనచేశారు.

పైచెప్పిన ఒడంబడికయొక్క కాలపరిమితిని పెంచవలసిందిగా బ్రిటిషుప్రభుత్వం తరపున విదేశాంగమంత్రి రష్యాప్రభుత్వానికి లోగడ అనేక పర్యాయములు ప్రతిపాదన చేసియున్నాడు; కాని ఈ ప్రతిపాదనలయెడ రష్యా ఔదాసీన్యం వహించింది. అయినప్పటికీ, బ్రిటిషుప్రభుత్వముయొక్క వైఖరి పూర్వము ఎలాగు ఉన్నదో, ఇప్పటికీ అలాగేఉన్నది; పదరు ఒడంబడిక రద్దుఅయిందన్న అభిప్రాయంగాని దానితో ఇకమీదట పని తీరిపోతుందన్న భావంగాని మాకేమాత్రమూ కలగనైనా కలగలేదు. అదీగాక, జర్మనీ తేరుకొని ఒకవేళ దురాక్రమణకు మళ్లీ ఇంకోసారి పూనుకున్నట్లయితే, ఉభయ దేశములు ఒకరికొకరు తిరిగి సహాయపడవలెనని ఆ ఒడంబడికలోని 4వ సూత్రమందు ఎలాగూ ఒక నిబంధన ఉండనే ఉన్నది.

ఉభయపక్షములూ కావాలని ఈ సూత్రాన్ని రద్దుచేసుకొనే వంతవరకూ, సదరుసూత్రం అమలులో ఉన్నట్లే పరిగణించబడవలెనని ఒడంబడికలోనిబంధించబడి ఉన్నది. కాబట్టి ఇందులో అనుమానానికిగాని అసంతృప్తికిగాని ఏమాత్రమూ తావులేదనే మా అభిప్రాయం."

న్యూ యేషియాటిక్ ఇన్సూరెన్సు కం॥ లి॥
హెడ్డాఫీసు: న్యూఢిల్లీ.
ఛైర్మన్: బి. ఎం. బిర్లాగారు.
1946 క్రొత్త వ్యాపారము రూ. 3,30,43,000
బళ్లారి, నెల్లూరు, తూర్పుగోదావరి, విశాఖపట్టణము జిల్లాలలో, జీతము, అలవెన్సు లేక కమిషన్ పద్ధతిమీద, ఇన్‌స్పెక్టర్ల పనికి దరఖాస్తులు కోరబడుచున్నవి. పూర్వానుభవమున్నచో తెలియజేయుచు పలుకుబడిగలవారు మాత్రమే దరఖాస్తు చేయవలయును.
బ్రాంచి మేనేజరు,
న్యూ ఏషియాటిక్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.
ఆంధ్రబ్రాంచి, గాంధీనగర్-బెజవాడ.

అసలైన రంగూన్ వజ్రములు
Telegram: "Santha". ఒరిజినల్ Factory: "Trichy"
శాంతా వజ్రములు
(రిజిస్టర్డు)

రాయల్ స్టారు వజ్రములు
(రిజిస్టర్డు)
వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గమనించి పంపబడును.
ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలునాయుడు,
షరాబు అంగడి,
పెద్దబజారు : : తిరుచినాపల్లి.

గంటల పంచాంగం

వ్యయ సం॥ పౌష బ॥ చతుర్దశి
1947 సం॥ జనవరి 21 మంగళవారం
సూర్యోదయం క॥ 11-58 పూర్వాహ్ణం క॥ 2-40 వర్జ్యం రా॥ 11 32 ల 1-19 క॥.
బ॥ అమా॥ జనవరి 22 బుధవారం
బు॥ అమా॥ ప॥ 2-4 ఉ॥ సా॥ 5-16 వర్జ్యం రా॥ 9-39 ల 11-24 క॥.

ఆంధ్రపత్రిక
వ్యయ సం॥ పౌష బ॥ చతుర్దశి
మంగళవారము

సాహిత్యము, అభ్యుదయము

ఆంధ్రులలో సాహిత్య చైతన్యము వృద్ధి పొందుతూన్న దనేందుకు కొద్దిరోజుల వ్యవధిలో రెండు పెద్ద సారస్వత సమావేశాలు అఖండముగా జరగటమే ప్రబల నిదర్శనము. మొన్న మొన్ననే సాహితీ సమితి తన సమావేశమును జయప్రదముగా జరపుకొనినది. నేడు అభ్యుదయ రచయితల సంఘము తన చతుర్థమహాసభను, మద్రాసులో అత్యుత్సాహముగ జరపుకొనినది. న్యాయమూర్తులుగా ప్రఖ్యాతి గడించుకొనియూ, తమలో ప్రబలమైన సారస్వతాభిలాష అంతర్వాహినిగా ప్రవహించుచూ వచ్చి పొంగిన, న్యాయమూర్తులు రాజమన్నారు, గోవిందరాజాచార్యుల వారలు ఈ సభకు పెద్దలుగా నిలుచుటయు, దేశమందలి ఉత్తమరచయితలందరూ సభా కార్యక్రమమున పాల్గొనుటయు, సాహిత్యమునకు, వర్గపాక్షిక భేదము లేవియూ లేని సామరస్య సంబంధ మొకటి గాఢమైన దున్నదని సూచించుచున్నది. సాహితీ సమితివారు తమ సభలలో తెల్పుకొన్న ఆదర్శములకు, అభ్యుదయమహాసభ వెలిబుచ్చిన సందేశములకు ఎక్కువ భిన్నత్వము కన్పించుటలేదు.

మానవసంఘము ఏకమొత్తముగా ప్రత్యేక వ్యక్తుల వలెనే తన శాశ్వతత్వమునకు అభివృద్ధికి తగిన భావములను పెంపొందించుకొనుచుండును. అభివృద్ధి నిరోధక భావములు తాత్కాలికావసరములకుగా పైకి పొంగినను, సంఘము తన అభివృద్ధిని గుర్తించుకొని వాటిని రూపుమాపుకొనును. విశ్వమానవ జీవితదశలో క్లిష్టత లేర్పడు సమయమున ఈ భావములు విశ్వమంతటను మానవలోకమును ముంచెత్తుచునే యుండును. సంఘములోని ప్రతి వ్యక్తియు ఈ భావతరంగములో అవ్యక్తముగ మునిగిపోవుచున్నను ప్రతిభావంతుడైన కవి మాత్రమే ఈ తరంగమును స్పష్టముగా నవగాహన మొనర్చుకొని, రసపుష్టిగల రూపములో వ్యక్తమొనర్చి, సంఘహృదయపు తంత్రులను ఈ వీణాస్వనమున కనుగుణ్యముగ మ్రోగించి, సంఘాభివృద్ధికి కారణమౌతుండగలిగి యున్నాడు. వివిధ యుగముల ప్రాక్పశ్చిమ ప్రతిభాశాలు రందరూ, తమ తమ కాలముల, విశ్వమానవ సంఘ భావము నవగాహన మొనర్చుకొని, ప్రయోజనపరులైనవారే. అవ్యక్తముగా సంఘము భావించుకొన్న విషయమును సువ్యక్తమొనరించి సంఘము తన భావసంపదను పెంపొందించుకొనునట్లు చేయుటయే ఉత్తమసాహిత్యము.

"పదిమైళ్ల వేగముతో నడచు జాతికన్న ఏబదిమైళ్ల వేగముతో నడచు జాతి ఐదురెట్లు అభ్యుదయ వృద్ధి సంపన్నదనుకొనుట పొరపాట"ని డీన్ ఇన్జ్, చెప్పెను. అభ్యుదయమునకీ విపరీతార్థము ప్రతిపాదించుకో నక్కరలేదు. సంఘము వ్యక్తికీ వ్యక్తికీ కల సామరస్యము ఐదురెట్లు పెరుగగల్గినచో ఆ జాతి ఐదు రెట్లుగా అభ్యుదయ మందుకొనినదని చెప్పగల్గుటకు సందేహములేదు.

ఏ సమాజము పేర కృషి జరిగినను, సారస్వత సేవకులే సమాజికులైననూ, ఫలుల సంఘము కోరునది ఫలితము. ప్రతిభావంతుడైన కవిమాత్రుడే రూపమున గోచరించినను, అవ్యక్తముగ తమ్మొందోళన పెట్టుచు, తమకు తెలియకుండ తమ్ము ముంచెత్తుచున్న విశ్వజనీనభావ సముదాయమును, సార్వజనీనమైన వివిధ జీవ సంఘర్షణలలో తమ కర్థముగాక కలఱుంపచేసెడి, బీజప్రాయమైన సూత్రధర్మములను రమ్యమైన రూపములో తమకు సుబోధకమొనర్చగలుగుటయే సంఘము ఆశించును. ఈ ప్రయోజనమునే సమాజ సాహితీపరులెక్కువగా సంఘమున కందించిన ఆ సమాజము సంఘ గౌరవమున కంత ఎక్కువగా భాజనమగును. ఆయా కవి తల్లజులు కూడ ఉత్తమస్థాన మలంకరింతురు.

ప్రపంచసంగ్రామ బాధలకు, దుర్భరక్షామములకూ, మతకల్లోల తీవ్రతలకూ, స్వాతంత్ర్య సిద్ధికి జీవితావసరములు సమకూడలేని దుర్భిక్షములకూ ప్రచండముగా గురియై భారతదేశము, ప్రపంచభాగములన్నిటికన్నను డెక్కువ వేదన ననుభవించుచున్నది. మానవజీవిత శక్తుల తీవ్ర సంక్షోభతరంగములు భారతదేశమును మహాకల్లోలముగా నేడు ముంచెత్తుచున్నవి. ఈ తరంగతీవ్రతలే, శాశ్వత మానవాభ్యుదయ భావములను అవ్యక్తహృదయములలో మ్రోగించుచున్నవి. ప్రతిభావంతులైన కవులసృష్టికి ఇంతకన్న అదనైన సమయము, భారతదేశము కన్న తగియున్న దేశము నేడు లేనట్లు తోచుచున్నది.

అభ్యుదయ రచయితల సభా వేదికనుండి కూడ ఇందు కనుకూలమైన సందేశములే వెలువరించబడినవి. "సంఘంలో సభ్యులైనంతమాత్రాన ఎవ్వడూ అభ్యుదయ రచయిత కాజాలడు. సభ్యుడు కానంతమాత్రాన కాకపోడు." అని అధ్యక్షులు చెప్పిన విధముగానే, వివిధ కవిశ్రేష్ఠులూ, రచయితలూ, విశిష్ట సాహితీపరులూ, ఈ సభాసమావేశమున సమకూడుట బట్టి, ఆంధ్రసాహితీ సంపన్నులందరిలోనూ, దేశప్రయోజనార్థకములైన భావబంధములు సన్నిహితత్వ మేర్పరచి, దేశాభ్యుదయార్థులై ఎల్లరూ కలిసి కృషిచేయగల ఉత్సాహమును కల్పించుచున్నట్లుగానే ఆశ జనించుచున్నది.

రూజ్‌వెల్ట్ జీవితచరిత్ర ఫిలిం

అమెరికా అధ్యక్షుడుగా 3 దఫాలు యెన్నిక అయి 1945 లో అధ్యక్షులుగానే ఉంటూ మరణించిన ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ జీవితాన్ని ఫిలింతీశారని, ఫిబ్రవరిలో విడుదలవుతుందనీ గ్లోబ్ వార్తాసంస్థ లండన్ నిలేఖ వ్రాస్తున్నాడు.

భారతస్వాతంత్ర్యము: లండనులో సంభాషణ

లండను, జనవరి 19: భారతకు స్వాతంత్ర్యం ఏ తేదీనాటికి యిచ్చెదరో ఆ తేదీ నిర్ణయము ఒక్కటి మాత్రము ఇంకా చేయవలసి యున్నదనియు, బర్మా ప్రతినిధులు కోరికలన్నింటిని మాత్రము బ్రిటిషు గవర్నమెంటువారు ఆమోదించి బర్మాకు స్వాతంత్ర్యము నిచ్చుటకు పూర్తిగా సమ్మతించిరనియూ భారతదేశంలోని ఒక అమెరికను వార్తాసంఘము వార్త నొకదానిని ప్రచారము చేసింది. కాని, ఇదంతా పట్టి అవ్యక్తపు ఊహాగానమని లండనులోని రాజకీయ వర్గములవారు చెప్పుచున్నారు లండనులోని మంత్రివర్గ ప్రతినిధి యొకరు యిలా అన్నారు. వస్తుతః బర్మా ప్రతినిధివర్గముతో బ్రిటిషు మంత్రివర్గము సాగించుచున్న సంభాషణలకును ఉపోద్ఘాతావస్థలోనే యున్నవి.

జరుగుతున్న సంభాషణలగూర్చి అనవసరమైన వ్యాఖ్యానాలు జరుగుట సంభవించుననియు తద్వారా వ్యవహార భంగమగుననియు తలంచి బ్రిటిషు గవర్నమెంటువారు ప్రస్తుతం జరుగుచున్న సంభాషణలగూర్చి ఏమిన్నీ వెల్లడిచేయడంలేదు అమెరికను వార్తాసంఘము వెల్లడిచేసిన వార్తమూలంగా ఆపోహలు దుర్గ్రహములు కలుగుట సంభవించినది. ప్రస్తుతము లండనులో జరుగుచున్న సంభాషణలగూర్చి ఏవిధమైన వ్యాఖ్యానము ఊహాగానము చేయుటకు వీలులేదు.

బర్మా నాయకులు లండనుకువచ్చి 10 రోజులైనది. ఈ 10 రోజులలోను బ్రిటిషు ప్రధానితోగాని యితర బ్రిటిషు మంత్రులతోగాని వారు మాట్లాడినది మొత్తము 4 గంటలు మాత్రమే. మంగళవారం, బుధవారం, గురువారం, దినములయందు రోజు కొకసారి రాండు చేబిలు సమావేశము జరుపదలచిరి. శుక్రవారంనాడు 2 సమావేశములు జరుపదలచిరి. ఈ నిర్ణీత సమావేశములలో రెండు మాత్రమే జరిగినవి అని బుధవారంనాడు, గురువారంనాడు జరిగెను.

బర్మానాయకులు కోరిన స్వాతంత్ర్యమును నిర్వచించెడి మరతులలగల విజ్ఞప్తిపత్రమును తిరిగి బర్మా నాయకులు తమలో తామునిమ్మించి చర్చించుకొనుచున్నారు. బర్మా మీదకు జపానువారు దండెత్తుటకు పూర్వము బర్మా ప్రధానమంత్రిగా నుండిన యు-సా గారు కూడా లండను విచ్చేసిరి. ఈ బర్మా నాయకులు గత సోమవారం సాయంకాలం వారి హోటలు నందు దీర్ఘకాలం సమావేశమై మాట్లాడుకొనిరి. వీరు బ్రిటిషు మంత్రులకు సమర్పింప దలంచిన విజ్ఞప్తి విషయములో బర్మా నాయకులకు పరస్పర విభేదములు ఉన్నట్లుగా కన్పించుచులేదు.

మంగళవారం నాడు బ్రిటిషు ప్రధాని అధ్యక్షతను జరిగిన సమాలోచన ఫలించలేదు అందుచేత డౌనింగు స్ట్రీటులో బ్రిటిషు ప్రధాని మకాముపద్ద బుధవారం నాడు తిరిగి సమావేశం జరిగెను. బర్మా నాయకుల విజ్ఞప్తి స్థూలంగా ప్రారంభ పరిశీలన చేశారు. ఆ విజ్ఞప్తిలోని ప్రధానాంశములను రేపు సోమవారం సమావేశములో, ఒక్క టొక్కటిగా విమర్శిస్తారు.

ముఖ్యమైన అంశ మేదనగా బర్మా రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచేయుటయే.

1935 సం॥ బర్మా రాజ్యాంగ చట్టము యిప్పుడు బర్మాలో అమలునందున్నది. యీ రాజ్యాంగచట్టము ప్రకారంగా రాజ్యాంగ పరిషత్తుకు ప్రతినిధులను ఎన్నుకొనుట కూడదని బర్మానాయకులు అభిప్రాయపడ్డారు. సరాసరి ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులే యుండవలెనని బర్మా నాయకుల పట్టుదల—

తాత్కాలిక ప్రభుత్వోద్యోగులకు ఇచ్చిన అధికారాలేక ప్రభుత్వాధికారములను యివ్వవలెనని బర్మానాయకులు కోరుచున్నారు. పరిపాలిత ప్రాంతాలకుకూడా స్వపరిపాలనాధికారమును ఇవ్వవలెననుచున్నారు. లండనులోని బర్మా కార్యదర్శి అధికారమును ట్రాన్సఫరు చేయవలెను. ప్రమాణ సంయుక్త రాజ్యమహాసభలో బర్మాకు ప్రాతినిధ్యమును కలుగజేయవలెను. ఈ విషయములుకూడా ముఖ్య విషయములుగా చర్చింపబడుచున్నవి.

బర్మానాయకులు నేడు సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారి స్వగ్రామంలోని భవనమందు బసచేయనికి అందటనే నేటిరాత్రి పరస్పర సమాలోచన చేయుచున్నారు.

రేపు డౌనింగువీధిలో సమావేశాలు జరగును. ప్రధానమంత్రిగారి అధ్యక్షతన విందొకటి జరుగును. లండనులో యీస్టుఇండియా అసోసియేషను వారు వీరి గౌరవార్థంగా సభచేసెదరు. అటు పిమ్మట ఇండియా లీగుపార్టీవారిచేత విందు జరుగును. ఇండియా కాన్సులేటులో వీరికి సన్మానము జరుగును. ఇండియా హైకమీషనరగు సర్ సాయాజీరావు గారు శుక్రవారంనాడు వారికి విందు చేస్తారు.

గాంధిజీ ప్రకటన

(1వ పేజి తరువాయి)

నేపుల అక్కడనే ఉండిపోయినాడు.

నవఖాళీలో పోలీసు సూపరింటెండెంటు అబ్దుల్లా ఈ రోజు ఉదయము బదర్‌పూర్ గ్రామమువచ్చినాడు. ఆయన గాంధీజీ వెంట బయలుదేరి అటల్‌హోరా గ్రామములో చేరినాడు. గాంధీజీ ఇక్కడ కొమినిశర్మ ఇంట్లో మకాము చేసినాడు.

బదర్‌పూర్ గ్రామములో ఒకానొక ముస్లిము గాంధీజీతో ఆయా విషయాలు చర్చిస్తూ గాంధీ జిన్నాలు ఉభయులు శాంతి ఏర్పడుకుంది అని అన్నాడు బదర్‌పూర్‌లో నిన్న సాయంత్రం ప్రార్థన సమావేశములో ఈ విషయాన్ని ఎత్తుకొని గాంధీజీ ఈ విధముగా చెప్పినాడు.

"నేను అద్భుతశక్తులు కలవాడను అనే భ్రాంతి నాకు ఏమిన్నీ లేదు. నేను అనేక వర్ణాయములు జిన్నాను కలసుకొన్నాను. ఈ విషయము ప్రజలు అందరికిన్నీ తెలుసును. మేము ఉభయులమున్నూ స్నేహితులుగానే మాట్లాడినాము. పర్యవసానము మాన్యముగా పరిణమించింది. నాయకుడు ఎప్పుడున్నూ అనుచరులను అనుసరించి ఏర్పడుతూ ఉంటాడు. ఇది యథార్థము. ప్రజలలో ప్రచ్ఛన్నముగా ఉండే అభిప్రాయాలే నాయకుడిలో ప్రతిఫలిస్తూ ఉంటవి. ఇది ఒక్క భారతదేశములోనే కాదు. ప్రపంచము అంతటా ఇదే విధముగా ఉంటుంది. అందువల్ల హిందువులు కానీ ముస్లిములు కానీ తమ నిత్యకృత్యాలకు సంబంధించిన విషయాలలో ముస్లిము లీగ సలహాలను కానీ హిందూ మహాసభ సలహాలనుకానీ కాంగ్రెసు సలహాలను కానీ పొందవద్దని నేను సలహాఇస్తున్నాను. నిత్యకృత్యములలో బాధించే సమస్యలను వారిలో వారే పరిష్కారము చేసుకోవలెను. అట్లా చేసేట్లయితే ఇరుగుపొరుగు వారికి స్నేహము ఏర్పడుతుంది. ఆ స్నేహభావము నాయకులలోనూ దోతకము అవుతుంది. రాజకీయసంస్థలు రాజకీయ సమస్యలనే పరిష్కరించవలెను. ఇరుగుపొరుగున ఉన్నవారు జబ్బుతో బాధపడుతూ ఉంటే కాంగ్రెసు దగ్గరకు వస్తే తితే కాంగ్రెసు ఏమిచేయగలదు? లీగు తగ్గరకు వస్తే తితే లీగు ఏమి చేయగలదు? ఈ మాదిరిగా చేయడం అసందర్భము.

స్త్రీలదగ్గర్నున్నూ వెంటనే విద్యారక్షులయ్యేటట్లు చేయవలెనని జిన్నా సలహా ఇచ్చినాడు. విద్య అంటే అక్షరజ్ఞానము ఒక్కటే చాలదని నా అభిప్రాయము. అక్షరజ్ఞానము ఉన్న పురుషులు అక్షరజ్ఞానము లేనివారికన్న మంచిస్థితిలో లేరు. చదువుకొన్నవారు ప్రపంచములో వాణిజ్య మార్పులకు సరి కాతేదా? జర్మనీదేశములో హిట్లరు అనుసరించిన అక్షరజ్ఞానము ఉన్నవారు అందరూ ఏమయినారు? — ఈ నాడు వారిని తలచుకొంటే చాలా విచారము వేస్తుంది. మనుషులకు కావలసింది అక్షరజ్ఞానము కాదు. విద్య, విద్య అంటే యుక్తాయుక్త పరిజ్ఞానముతో జీవించడము. ఇరుగుపొరుగు వారితో సఖ్యముగా ఉండడము తెలియకపోయినట్లయితే ఎంత తెలుసుకొంటే ఏమి ప్రయోజనము! ఇరుగుపొరుగువారి విషయములో కొంత మంది పరమ తప్పిదము చేస్తేనాకు అందుకు పశ్చాత్తాపపడవలెను. తమ్ముళ్లు మీ చదలసినదని భగవంతుణ్ణి ప్రార్థించవలెను. ఈ విషయమున శిక్ష అనుభవించవలసిన వారు అందరు ఉన్నతేశుడు అవుతాడు తాను చేసిన తప్పును పరిహరించుకోకుండా ఏప్పుడూ మానవుడు ప్రవర్తించరాదని మహమ్మద్ ప్రవక్త చెప్పినాడు. అందువల్ల ప్రాయశ్చిత్తము చేయవలసినదే చాలదు ఇరుగు పొరుగు వారితో స్నేహముతో సద్భావముతో ఉండడము ముందుగా చేర్చుకోవలెను. మొత్తము జనములో సగము మంది స్త్రీలు వారి అజ్ఞానాన్నీ వారి మూఢ నమ్మకాలను ముందుగా తొలగించవలెను."

గాంధీజీ సంచారకార్యక్రమం

గ్రామము		తేదీ
ఏతురి	జనవరి	21
మనియాల		22
డాల్టా		23
మురియం		24
రేవకోపూరు		25
కమలపూరు		26
పల్లా		27
పంచకాక్		28
జోయగ్		29
అంకి		30
నబ్రగ్రామ		31
అమువ్వర	ఫిబ్రవరి	1
సత్తరియా	,,	2
సాంగ్రిల్		3

భూమితనఖా బ్యాంకులు

వార్షికసభ తీర్మానాలు

మదరాసు, జనవరి 20: మదరాసు భూమితనఖా సహకార బ్యాంకుల సభ ఆదివారం నిన్న ఉదయం అధ్యక్షులు కోరిక పై ఆర్. సూర్యనారాయణరావు రాయలసీమ సహకారసంస్థల విచారణ సంఘంవారు చేసినదని వివరంగా తెల్పుచు, అచట పలు తావులందు భూమితనఖా బ్యాంకులు లేవు కనుక, వ్యవసాయదారులకు ఋణము లిమ్మటకు ప్రయివేటు సహకార సంఘాలకే ఋణం దరఖాస్తులు గెకొనె అధికారం యివ్వాలని సూచించిరి. రాయలసీమలో గ్రామ సహకార సంఘాలబ్యాంకు ఋణాలు యిచ్చే యేర్పాటు చేయమని కేంద్రబ్యాంకు డైరెక్టరులను కోరుచు సభలో తీర్మానించబడెను. క్రొత్తచోట్ల భూమితనఖా బ్యాంకులు స్థాపించాలని కోరుచును, గ్రామాలలో రిజిస్టరీ పట్టాయుంటే భూమి వాని స్వంతమని నిర్ణయించవచ్చునని నిర్ణయించుచు చట్టం చేయుమని, జమీను మిట్టాభూములు పర్యేశానివారిని వ్యవసాయదారులకు, సస్యద్వారా ఋణం యిచ్చుటకు అవకాశాలేర్పరుచవలెననియు, అన్ని భూములు పర్యే చేయించవలెననియు ప్రభుత్వవారిని కోరుచు తీర్మానించబడెను.

ఋణం చేయువానికి వడ్డీ 5% వరకు తగ్గించవలెనని వేరొక తీర్మానం అంగీకరించబడెను.

ఆంధ్రరాష్ట్ర దినోత్సవం

(1వ పేజి తరువాయి)

జాతర్యకరకూడా నిర్వివాదాంశమని శ్రీ విశ్వనాథంగారు చెప్పిరి

ఇంక పరరాష్ట్రాలలో చేర్చబడిన తెలుగు ప్రాంతాల సమస్యమై మన సంఘాలు పరరాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలనాశక్తాల నివ్వకు. అందువల్ల సోదర్యసమస్య రాజ్యాంగ పరిషత్తు పరిష్కరించాలి. ఈ కారణాలు ఘనస్వీకరించుచు ప్రకాశంగారు విమర్శకులకు సంఘస్థానమ ఆగీకరించలేదు

దీన్ని ఆధారంగా తీసుకొని మద్రాసు ప్రభుత్వంలోని ప్రకాశం ప్రభృతులు రాష్ట్రవిభజనానికి సుముఖులుగా లేరని ప్రచారం చేయడం ఆంధ్రులకే హానికరమని చెప్పుతూ, అందరూ సంక్షేమం కలిగి వుండాలనీ, ప్రజలందరూ ఏకమై నిలిచే రాష్ట్రనిర్మాణాన్ని నివారించడం ఎవరికీ సాధ్యంకాదనీ శ్రీ విశ్వనాథంగారు చెప్పిరి. ప్రజలకోరికే రాష్ట్రనిర్మాణం నిమిత్తమై ప్రకాశం ప్రభృతులు తమ మంత్రి పదవులనుకూడా విడిచి రాగలరనికూడా చెప్పిరి.

శ్రీయుతులు క్రొవ్విడి లింగరాజు, తిట్టా రాఘవాచారి, చూపవ పెద్ది లక్ష్మీనరసింహశాస్త్రి కె. వి. స్వామిగార్లు కూడా ఉపన్యసించిరి.

చీరాల జర్నలిస్టులతీర్మానం

చీరాల, జనవరి 16: ఆంధ్రరాష్ట్రం 1947 ఆఖరులోగానే ఏర్పడునట్లు చేయవలెనని ప్రజాపరిషత్తును కోరుచూ స్థానిక జర్నలిస్టులు నిన్నను సమావేశమై ఒక తీర్మానం చేశారు. ఈతీర్మానమును రాజేంద్రప్రసాద్, జవాహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్ గార్లకు పంపారు. స్థానిక ఫ్రెండ్స్ కాంగ్రెస్ వారికూడా ఇదేవిధమైన తీర్మానంచేసి ఆయా నాయకులకు పంపారు.

(స్వ. వి.)

ఆంధ్ర రాష్ట్రోద్యమ ప్రచారము

ప. గో. జిల్లాలో ఆంధ్రమహాసభ అధ్యక్షుని సంచారం

నూజివీడు, జనవరి 16: ఆంధ్రమహాసభాధ్యక్షులు శ్రీ ఉయ్యూరు కుమారరాజా, ప్రధాన కార్యదర్శి శ్రీ గుళ్లపల్లి పున్నయ్యశాస్త్రి, పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొమ్మాలపాటి సూర్యనారాయణ, శ్రీ శెఱుకుపాడు వేంకటనరసింహము, శ్రీ యర్రోజు మానవాచార్యులుగారలతో ఈ నెల 28 వ తేదీ నుండి, 27 వ తేదీ వరకు పశ్చిమ గోదావరిజిల్లాలో ఆంధ్రరాష్ట్రోద్యమము ప్రచారార్థము తాడేపల్లిగూడెము, కొవ్వూరు, గణపవరము, కణుపు, భీమవరము, ముక్కామల పట్టణములలో సంచారము చేస్తారు.

(స్వ. వి.)

కోనసీమ ఈనాందారుల సమావేశం

అంబాజీపేట, జనవరి 15: చెన్నరాష్ట్ర ఈనాందారుల సంఘ అధ్యక్షుని కోనసీమ ఈనాందారుల సమావేశం జరిగింది. భీమిడిపాటి నరసింహశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. ప్రభుత్వంవారు ఈనాములను ఈనాంగ్రామాలనూ, ఎస్టేట్లగర్గంనుంచి మినహాయించాలనీ, కొత్త పట్టాలు ఈనాములకు నిర్మించకుండా చేయాలనీ 1938 ప్రకాశం కమిటీ సిఫార్సులను శాసనం చేయాలనీ తీర్మానించారు.

బ్రిటిష్ ప్రాన్సుల సైనిక సహాయ ఒడంబడిక

మాస్కో, జనవరి 19: కమ్యూనిస్టు పత్రిక ప్రవ్దా ప్రకటనలో, అంతర్జాతీయ రాజకీయ సమీక్షకుడు విక్టోరోవ్ ఇటీవల లండన్లో బ్రిటిష్ ప్రభుత్వానికీ, ఫ్రెంచిప్రభుత్వానికీ జరిగిన సంభాషణల గురించి వ్యాఖ్యానిస్తూ ఇలా వ్రాశాడు:-"ఫ్రాన్సు ఆర్థికవ్యవస్థ అంతా యుద్ధానంతరం ఆధారపడి ఉండడంచేత బ్రిటన్ కిప్పుడు ఫ్రాన్సుమీద గట్టిపట్టు చిక్కింది. ఫ్రాన్సుమీద అన్ని విధాలా ఒత్తిడితీసుకువచ్చడానికి బ్రిటన్ దీని కొక సాధనోపాయంగా వినియోగించుకుంటున్నది; ఇటీవల లండన్లో జరిగిన సంభాషణలల్లో ఈ విషయం మళ్లీ ఒకప్రాయం నిరూపణ అయింది. లండన్ సంభాషణల ఫలితాల గురించి గత గురువారం నాడు వెలువడిన ప్రకటన ఫ్రాన్సుకే విధంగానూ సంతృప్తికరం కాజాలదు ఫ్రెంచి పరిశ్రమలయొక్క పునరుద్ధరణ బొగ్గు సప్లయిలమీద ఆధారపడివున్నదని ప్రకటనలో గుర్తించారు. కాని తనకు రూర్ నుంచి బొగ్గు వస్తుందని మాత్రం ఫ్రాన్సు ఆశ పెట్టుకోనవసరంలేదని ఖండితంగా చెప్పివేశారు"

ఇంగ్లండు ఫ్రాన్సులు పరస్పర సైనిక సహాయ ఒడంబడిక వ్రాసుకోడంలోనే జరుపుకున్న సంభాషణలగురించి విక్టోరోవ్ ఇలా వ్రాశాడు:- "జర్మనీ విషయంలో బ్రిటిషు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంవల్ల ఫ్రెంచి ప్రజలలో చాలా నుండికి ఆదుర్దా కలిగించి లండన్ రాజకీయ వర్గాలకొన్ని జర్మనీయొక్క సైనిక శక్తిని పునరుద్ధరించడానికి వేస్తున్న ఎత్తులే ఫ్రెంచి ప్రజలకు ముఖ్యంగా భయకారణమైనవి. జర్మనీ సైనికశక్తిని పునరుద్ధరించడంవల్ల మీకుకలిగే ప్రమాదమేమీ లేదని ఫ్రెంచి ప్రజలకు ఏదో ఒక విధంగా నచ్చిపించి సంతృప్తి పరచడానికి సహాయ ఒడంబడిక వ్రాసుకోవాలన్న ఎత్తువేగారని తోస్తున్నది"

ఐక్య యూరప్ కై చర్చిల్ ప్రచారం

లండన్, జనవరి 19: ఇంగ్లండు ఫ్రాన్సుల పరస్పర సైనికసహాయ ఒడంబడిక చేసుకోబోతున్నవార్త రష్యాకు చాలా ఆందోళన కలిగించింది. న్యూస్ క్రానికల్ పత్రిక స్థాపించగోరుతున్న యూరోపీయ సమితికి ఇది ప్రాతిపదిక అని వామపక్షీయులలో చాలామంది భావిస్తున్నారు; వామపక్షీయులలోకమంది నేడు యూరోపియన్ సమితికై ఇటీవల విన్‌స్టన్ చర్చిల్ ప్రారంభించిన ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. చర్చిల్ నాయకత్వాన ఏర్పడిన ఐక్యయూరప్ కమిటీలో ప్రధానులు ఎత్తికట్టుకొంటున్నారు, వామపక్షపక్షీయులు జనీవాలో లీగ్ ఆఫ్ నేషన్సులో టూమ్ డ్రిబెర్గ్‌వ్రాశాడు.

చర్చిల్ ప్రచారాన్ని ఖండిస్తూ, కోస్ అనే పార్లమెంటుసభ్యుడు, పశ్చిమ యూరప్‌ను ఐక్యంచేయడానికై చేసేప్రయత్నాలు, శాంతికి పురాణి అవడం బదులు, సంగ్రామానికి సన్నాహాలౌతాయనిఅన్నాడు.

రాజేన్‌బాబు ప్రకటన

(1-వ పేజి తరువాయి)

ఈ 210 మందిలో మొత్తం 160 మంది హిందూప్రతినిధులకు, 155 మంది మొత్తం 33 షెడ్యూలు తెగగల ప్రతినిధులలో 30 మంగాను కబద్ధశాఖల ప్రతినిధులు మొత్తం 5 గురు, భారతక్రిస్టియను ప్రతినిధులు 7 గురిలోను 6 గురు, 5 గురు సిక్కు ప్రతినిధులు మొత్తం 3 గురు ఆంగ్లో ఇండియన్ ప్రతినిధులు, 3 గురు పార్సీలు, 80 మంది ముస్లిం ప్రతినిధులలో 4 గురు ఉన్నారు. కాబట్టి నేను యీ పైన ఉన్న హరిజన సంఖ్యలు కట్టి, ఒక్క ముస్లిం ప్రతినిధులు తప్ప భారతక్రిస్టియన్ మైనారిటీలలో విభిన్న వర్గాలకు చెందిన ప్రతినిధులు వారు ఏరాజకీయపక్షాలకు సంబంధించి ఉన్నప్పటికి - యీ పరిమళ్ళనా వేశంలో పాల్గొంటున్నారు.

అందుచేత, యీ రాజ్యాంగ పరిషత్తు భారత ప్రజానీకంలో కేవలం ఒక్క వర్గానికే ప్రాతిధ్యం వహిస్తోందనడం సరి కాదు. అది హిందూ లేక సవర్ణ హిందూ సంస్థ అనడంగాని, సత్యాన్ని మరుగుపుచ్చి వాస్తవిక పరిస్థితికి పూర్తి విరుద్ధంగా మాట్లాడడమే అవుతుంది.

బి. ఎస్. మూర్తిగారు

పార్లమెంటరీ కార్యదర్శి బి ఎస్. మూర్తిగారు 21 తేదీ విమానంపై ఢిల్లీకి పోయి 22, 23 తేదీలలో లండను అఖిల భారత హరిజన సేవకసంఘం బోర్డు సమావేశంలకు హాజరవుతారు. హరిజన కార్యక్రమ చమర్యలగూర్చి అక్కడ జరిపే చర్చలతో కలసి ప్రోగ్రెస్ గనులు సంపాదిస్తారు. 27 వ తేదీ సాయంకాలం బెజవాడలో బయలుదేరి మద్రాసు మెయిలులో 28 వ తేదీ ఉదయానికి చెన్నపురి చేరతారు.

మదరాసు వస్త్రవిధానం

కేంద్రప్రభుత్వం కాదన హక్కులేదు

న్యాయాధికారుల సూచన

మదరాసు, జనవరి 20: వస్త్రపరిశ్రమల మిలుల అభివృద్ధివిషయమున మదరాసు రాష్ట్ర ప్రభుత్వంవారు గానించిన నిర్ణయాన్ని కాదనడానికి కేంద్రప్రభుత్వంవారికి చట్టరీత్యా హక్కులేదని న్యాయశాస్త్రవేత్తలు మదరాసుప్రభుత్వంవారికి సలహాచేసినట్లు తెలియుచున్నది. ప్రధాని ప్రకాశంగారు యీ అభిప్రాయాన్ని ఢిల్లీ ప్రభుత్వంవారికి తెలియజేసి, మరుకదుల్లి విషయమై తిరిగి వారితో యీ వారము నందు చర్చింతురు

రివెన్యూబోర్డు రద్దు

మదరాసు, జనవరి 20: మదరాసు ప్రభుత్వంవారు రివెన్యూబోర్డు రద్దుచేసి ఖర్చులు తగ్గించి, రివెన్యూశాఖను పునరుద్ధరింప చేయదలచినట్లు సంబరులలో యీ పత్రికయందు ప్రకటింపబడిన, సూచనలు యీ నెలలో సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘంవారు (కరంతు, భావ్యం, అనివాలిలింగంగార్లు) వివరముగా చర్చించి. ఇంకను స్థిరనిర్ణయాలు చేయలేదు

కె. లింగరాజుగారు పార్లమెంటరీ కార్యదర్శి 21, 22 తేదీలందు నీలం జిల్లాలో సంచారంచేసి 23 మదరాసు వత్తురు.

సేల్సుటాక్సు పెంచుట

మదరాసు, జనవరి 20: రివెన్యూ మంత్రి కె. ఆర్. కరంతుగారు రాష్ట్రములో వివిధ వర్తకసంఘాల ప్రతినిధుల సభను నేడు కొన్నిటు మంచిరమున ఏర్పాటుచేసి, వస్తువిక్రయం పన్ను వృద్ధి చేసి, మద్యనిషేధం వ్యాప్తిచేసే లోటు పూర్తి చేయుట గూర్చి కొన్ని సూచనలు చర్చించిరి. సాలీనా 10000 కనీస వ్యాపారనియమం 7000 వరకు తగ్గించి, ఎక్కువ మంది వర్తకులపై యీ పన్ను విధించుట, వర్తకులబద్ధ లైసెన్సు రుసుము వసూలు చేయుట, పన్ను రేటుగూడ వృద్ధిచేయుట, ప్రతి స్ట్రాలు పన్నుగు మిపోయింపులు తొలగించుట మున్నగు సూచనలు చర్చింపబడినవి. కొందరు ప్రతినిధుల సూచనపై చర్చ ఫిబ్రవరి 5 వ తేదీ మధ్యాహ్నము 3 గంటలకు సభ వాయిదా వేయబడెను.

హైవేసు శాఖ

మదరాసు ప్రభుత్వంవారు హైవేసు శాఖ సిబ్బంది విధానము ఫిబ్రవరి 1 నుండి మార్చుచు ఉత్తరవులు జారీచేశారు ఇపుడు రాష్ట్రమంతయు 6 సర్కిల్సుగను 36 డివిజనులుగను విభజించబడియున్నవి. జిల్లా బోర్డు రోడ్లకు వేరుగను, ప్రభుత్వం రోడ్లకు వేరుగాను రెండు జట్టుగ అసిస్టెంటు, ఇంజనీర్లు, సూపర్ వైజర్లు మున్నగు దిగువ సిబ్బంది గలరు. ఇకముందు రాష్ట్రమంతా 5 సర్కిల్సుగా నుండి, ఒక సర్కిలుకి 5 జిల్లాలు చొప్పుననుండును. మొత్తం 30 డివిజనులు ఇంజనీర్లు దూరు. జిల్లా బోర్డు రోడ్లకు, ప్రభుత్వ రోడ్లకు గూడ ఒకే దిగువ సిబ్బంది యుండును. ఈ మార్పులవల్ల స

మళ్లీ మళ్లీ వచ్చు దద్దును త్వరితముగా నివారించుకొనుటకు పెట్టసిన్ కాస్మొటిక్‌ను వాడుడు. ఇది వ్యాధి మూలకారకమగు తావులను చొచ్చి, ఊపిరితిత్తులను, వాయు మార్గమునుశుభ్రముచేసి కళ్లెము వేడలించును.

కోరింత దగ్గులకు, పడిశెభారములకు, ఇన్‌ఫ్లుయంజా, శ్వాసకాస మొదలగువాటికి ఇది నమ్మకముగా పనిచేయును. పిల్లలకు వాడుటకు, నీలిరంగు కాగితము గల పిల్లల పెట్టసిన్‌ను ఉపయోగించుడు.

4, 16 ఔ॥ పీపాలలో ఇది లభించును.

లండన్ ఆఫీసు: 128/129 లీడన్‌హాల్ స్ట్రీట్, లండన్, ఇ.సి.2
స్థాపకులు: ఎం. జే వోరా & కో.
423 కాల్బాదేవీరోడు, బొంబాయి 2.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: దక్కన్: దక్కన్ డిస్ట్రిబ్యూటర్లు, లక్ష్మీరోడ్, పూనా 2. సెంట్రల్ ఇండియా, సెంట్రల్ ఇండియా డిస్ట్రిబ్యూటర్లు 44 క్లాంబాగ్‌రోడు, ఇందోరు. మద్రాసు ప్రసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు ఓరియంటల్ మర్కంటైల్ యేజన్సీ 99. ఏ ఆర్మీనియన్ వీధి మద్రాసు.

16 రోజుల్లో 1 అం॥ మొదలు 4 అం॥ వరకు ఎత్తు పెరుగగలవని హామీయిచ్చుచున్నాము. మీరు పొట్టిగావుంటే, కారణం, మీ దేహములోని 200 వృద్ధిగ్రంథులు పనిచేయకుండుటయే. టాల్బుసైన్ సైంటిఫిక్ సిస్టం. యీ గ్రంథులను ప్రబోధించి 16 దినములలో మీఎత్తును హెచ్చించును. టాల్బుసైన్ బిళ్లలు, ఇంగ్లండులో ఒక సుప్రసిద్ధ లేబరేటరీలో తయారగును. రోజుకు 2 బిళ్లలు చొ॥న 16 దినములు వాడినచో మీ పెరుగుదల మీకే తెలియగలదు. ఈ అద్భుతమైనఔషధము వేనకవేలమంది జీవితసాఫల్యమునకు కారణమైనది.

టాల్బుసైన్ గ్లాండ్‌పుడ్ ప్రతిస్థాపకులు, పూటీ పత్రముగూడ పంపబడును. చౌకరకపు అనుకరణముల నిరాకరింపుడు. "టాల్బుసైన్"పేరు చూడుడు.

ఒక ప్యాకెట్టు రు 5/8. తపాలు, ప్యాకేజీకర్చులు ప్రత్యేకముగా రు 1/-. దినదినము వచ్చే వేలకొలదీ అర్జీలతోపాటు, అనేక యోగ్యతాపత్రములు గూడ మాకు అయాచితముగ వచ్చుచున్నవి.

MADE IN ENGLAND
TALSPINE

Distributors;
The British Trading Company,
Licensed Pharmaceutical Dealers and Manufacturers. Dept. No. AT
20, Candy House. Mere Weather Road,
Opp. Taj. Bombay.

ఉబ్బసము

"సంజీవభూతి" (చిత్రకోట) ఉబ్బసవ్యాధి నివారకము. దీనిని 5-2-1947 పూర్తిమనారుగా ఒక మోతాదు సేవించినచో, ఉబ్బసపు దగ్గును పూర్తిగా నివారించును. తాలులు ఇంగ్లీషులో వ్రాయుడు

MAHATMA AGHORE BABA.
Ayurveda Ashram, P.O. CHITRAKOT U.P.

తామర, కురుపులు, యెగ్జీమా, మొటిమలు, కోతలు, గజ్జి వగైరాలను పోగొట్టుటకు

"సోనాల్" "SONAL"

'బయోసరస' 'Bio-Sarasa'

రక్తమును శుద్ధిపరచుటలో మిక్కిలి శక్తివంతమైన టానిక్కు. వాతరోగము, కీళ్ల వాతము, నడుమునొప్పి, తుంటినొప్పి, పొలుసు రోగము, తామర, చర్మవ్యాధులు నన్నిటిని పోగొట్టును.

డిస్ట్రిబ్యూటర్లు

టి.ఎ.సి. నాగలింగంపిళ్లై & సన్సు, కెమిస్టులు, మధుర.

ప్రజలకు నచ్చిన సిగరెట్టు



Bears'
ELEPHANT
CIGARETTES

సిగరెట్టు ఒక కానీ

THOMAS BEAR & SONS. LONDON

E/30

బెజవాడలో త్యాగబ్రహ్మ శతవార్షిక వర్ధంత్యుత్సవముల సందర్భంలో తీసిన చిత్రము. కూర్చున్నవారు శ్రీ విమలానంద భారతీ స్వాములవారు, ద్వారం వెంకటస్వామి నాయుడు, పారుపల్లి రామకృష్ణయ్య, పిరాట్ల శంకరశాస్త్రి, మదాలి శివశర్మ, కోన వెంకటరాయ శాస్త్రిగార్లు మొదటి వరుసలో నిలబడినారు.

త్యాగబ్రహ్మ శతవార్షిక వర్ధంతి

బెజవాడ ఉత్సవాల పరిసమాప్తి

బెజవాడ, జనవరి 15: ఇక్కడ గత ఐదు రోజుల్నించీ జరుపబడుతూన్న శ్రీ త్యాగబ్రహ్మ శతవార్షిక వర్ధంత్యుత్సవాలు ఈ రోజుతో పరిసమాప్తి చెందాయి. రోజు కూడా ఉదయం సాయంకాలం. సుమారు 10 పాటకచేరీలు ఒక్కొక్కటి అరగంట కాలం చొప్పున జరిగాయి. పాల్గొన విద్వాంసులందరికీ తర, కుల భేదం లేకుండా, ఈ విధంగా త్యాగరాజుల వారి సేవ చేయడానికి సమానావకాశాలు కల్పించి ఉత్సవ కార్యనిర్వాహకులు కొత్త, సరియైనది ఐన పంథాలో కార్యక్రమం నడిపారనడంలో సందేహం లేదు. నేటి ఈ కార్యక్రమంలో శ్రీమతి పి. సుశీల, శ్రీ డి. రంగారావు, శ్రీ ఎం. సుబ్బరాజు, శ్రీ ఎం. మల్లికార్జున అయ్యవాత్, శ్రీ ఏ. రామస్వామి, శ్రీ ఎం. పరమేశ్వర శాస్త్రి, శ్రీ ఏ. సత్యశారాయణ, శ్రీ జి. నీలకంఠం, శ్రీమతి ఆ. కామాక్షి, త్రిపుర సుందరమ్మ, శ్రీ ఎం. రాధాకృష్ణమరాజు, శ్రీ ఏ. శ్రీనివాసాచార్యులు, శ్రీ ఎన్. పట్టాభిరామయ్య, శ్రీ బాలా. లీ రామకృష్ణయ్యపంతులు, శ్రీ ఎం. వారి కృష్ణ, శ్రీ ఎన్. గోపాలకృష్ణయ్యచౌదరి, శ్రీ మాలంకు శివానందశాస్త్రి మొదలైన వారు పాల్గొన్నారు.

ఉత్సవముల ముగింపు సభ శ్రీ విమలానంద భారతీస్వాములవారి అధ్యక్షతన జరిగింది. సభలోనూ శ్రీ చేతిపూడి వీరభద్రయ్యగారు వ్యవహరించారు.

త్యాగరాజోత్సవాలను వచ్చే సంవత్సరం నుంచీ సప్తాహోత్సవంగా జరపాలనీ, ఈ దేవస్థాన వారు ప్రతిసంవత్సరం త్యాగరాజోత్సవాలు జరుపుతుంటారనీ, త్యాగబ్రహ్మ సంగీత పరిషత్తువారు కూడా ప్రతిసంవత్సరం జరిపే తమ ఉత్సవాలనీ ఆలయమందే జరుపుకోగలుగుతామనీ అన్నారు. ఈ దేవస్థానంలో పూజలు జరుపబడుతున్న బాలికాపాఠశాలలోని బాలికలకు సంగీతపరీక్షలు ఏర్పరచి, దేవస్థానం వారు వారికిచ్చే బహుమతులు పాల్గొన్నవారి సమక్షంలో పంపిణీ చేయడం పరిపాటిగా పరిషత్తువారు కోరారు. ఆంధ్రదేశంలోని విద్వాంసులు సంగీతం జనసామాన్యానికి అందుబాటులో ఉండేట్లు చేయవలసిందని కోరారు పరిషత్తువారు బాలికలను గాత్ర సంగీతములలోనే కాక వాద్యవిశేషములలోనూ ప్రజ్ఞాంతురాండ్రుగా తయారు చేయాలనీ, బాలికలనే రాబోయే ఆర్కెస్ట్రా దశమికి ఆ విధంగా బాలికలే గాత్ర మూర్క్వాద్యములు వాయించే పాటకచేరి ఏర్పాటుచేయిస్తే చాలా సంతోషిస్తాననీ, అన్నారు.

ఈ ఆలయంలో ప్రతి బహుళ పంచమి నాడూ జరిగే ఉత్సవ సందర్భాలలో ఆంధ్రదేశంలోని సంగీత విద్వాంసులందరూ తమ అవకాశం చూసుకొని వస్తూ ఉండవలెనని కోరారు తర్వాత శ్రీ పర్వతనేని వీరయ్య చౌదరిగారు మాటలాడుతూ ఆంధ్రులు ఇతర ప్రాంతాల విద్వాంసుల్ని అధికంగా గౌరవిస్తున్నా, ఆంధ్ర విద్వాంసులు దక్షిణప్రాంతానికి వెళ్లితే వారిని గౌరవించరనీ, దానికి కారణం, మన విద్వాంసులలో ఐక్యతాభావం లేకపోవడమేననీ, కాని నేటికైనా మనంకూడా కట్లు తెరచి త్యాగరాజులవారి ప్రాముఖ్యత గుర్తించి ఈవిధంగా ఆరాధన ప్రారంభించడం మనం సంతోషించి గర్వపడదగిన విషయమనీ అన్నారు.

వారి తర్వాత శ్రీ వింజమూరి శ్రీనివాసాచారిగారు పరిషత్తు భావికార్యక్రమం నిర్ణయించేందుకు మొత్తం ఆంధ్రదేశానికంటే ఒక కేంద్రంక్రింద బెజవాడలో అభివృద్ధిపర్చే నిమిత్తం, తగినంత స్థలం ఏర్పాటుచేయిస్తే చాలా సంతోషిస్తాననీ, అన్నారు.



రాజమండ్రి ఆంధ్రగానకళాపరిషత్తువారు శ్రీ త్యాగరాజస్వామి శతవార్షిక ఉత్సవ ఆవరణలో నెలకొల్పిన శ్రీ త్యాగరాజస్వామి ఆరాధన మంటపము.

రాజమండ్రిలో, ఈనెల 8, 9, 10 తేదీలలు కలాభిగర్దని ఏ మిత్తు ఎక్కడ జరిగిన శ్రీ త్యాగరాజ శతవార్షికవర్ధంతి మహోత్సవంలో పాల్గొన్న కళాకారులు.

కూచున్నవారు ఎడమనుంచి కుడికి-శిష్ట స్వాతాస్త్రిగారు భమిడిపాటి కామేశ్వరావుగారు అద్దేపల్లి లక్ష్మణస్వామి నాయుడుగారు వెనకనున్నవారు ఎడమనుంచి కుడికి-వారణాసి యజ్ఞనారాయణ శాస్త్రిగారు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు బుగ్గ పాపయ్య శాస్త్రిగారు.

ఢిల్లీలో ఆంధ్రదేశంలో సంగీతకళకు సంబంధించిన విద్వాంసులందరి మహాసభా బెజవాడలో పరామర్శలని సూచించారు.

శ్రీ పి. రామచంద్రరావు అరిపిరాల సత్యనారాయణగార్లు బెజవాడలో జరిగిన ఉత్సవాలు సాంప్రదాయ సిద్ధంగానూ, ఎల్లరియందూ సమానభావంతోనూ అందరికీ సంతృప్తికరంగానూ జరిగాయన్నారు

శ్రీ చక్రవర్తి (వీణ) వెంకటనారాయణాచార్యులుగారు ఈ సంగీత పరిషత్తువారు కృషిచేసి, పరిషత్తును యావదాంధ్రదేశానికి సంబంధించిన పరిషత్తుగా చేయాలని కోరారు. పరిషత్తు సంయుక్త కార్యదర్శి శ్రీ ఉండవల్లి కృష్ణమూర్తిగారు ఆంధ్రదేశంలోని సంగీతవిద్వాంసులందరూ ఈ పరిషత్తు తమదిగా భావించి, పరిషత్తులో చేరి బలపర్చాలని కోరారు.

పరిషత్ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ పారుపల్లి రామకృష్ణయ్యపంతులుగారు గానకళాశాలాస్థాపనవిషయంలోనూ, యావదాంధ్రదేశానికి ఏకైకసంగీత పరిషత్తు ఏర్పరచవిషయంలోనూ తాము రాజమండ్రిలో నెలకొల్పబడిన గానకళాపరిషత్తువారితో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలూ, మొదలైన వివరాలు తెలుపుతూ, యింతవరకూ ఆ ప్రయత్నం పూర్తిగా నెరవేరకపోయినా, మంచిదైనా తప్పక నెరవేరుతుందనీ, త్యాగబ్రహ్మవారి ఆల

(తరువాయి చూడుడు)

మదరాసు రేడియో

జనవరి 22 బుధవారము

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 7-30 యం. నైనా కౌముదా స్త్రీ (వీణ) 8-0 ఆంగ్ల వార్తలు. 8-15 టాకీ రికార్డులు 8-30 యస్. మత్తుగారావాక్షి సా॥ 1-30 ఆంగ్ల వార్తలు 2-15 హైస్కూల్ కళాశాలలో ప్రసారం 2-45 టి సూర్యకాంతి రికార్డులు సా॥ 5-30 కే సుబ్బారావు వయోలిన్ (వాగ్గేయకారుడు) 6-0 ఆంగ్ల వార్తలు 6-20 ఆర్కెస్ట్రా 7-0 ఆర్ ఆర్ కేశ సూర్తి ఫిడేలు రికార్డులు 7-15 టాకీ రికార్డులు రా॥ 8-0 బాలా (వీణ) 8-15 ఉమాపతి శాస్త్రి (వీణ) 9-0 ఆంగ్ల వార్తలు. 9-40 ఆకాశవాణి శ్రేణి 10-0 కే. మల్లికార్జునరావు.

మదరాసు 2 ఉ॥ 7-10; సా॥ 2-5; రా॥ 7-15 తెలుగు వార్తలు. రా॥ 6-30 ప్రాంతీయ కార్యక్రమం 7-30 రికార్డులు.

తిరుచినాపల్లి

సా॥ 5-0; శ్రీ. పి. కృష్ణస్వామి (ఫిడేలు) 7-0 రికార్డులు రా॥ 8-0 తిరుపతి కాటకం 10-0 రికార్డులు.

ఆంధ్రబ్యాంక్ లిమిటెడ్.

ఆంధ్రాబ్యాంక్ లిమిటెడ్ వారి లెక్కలు వ్రాయుచున్నారు: ది 31-12-46 తో అంతమైన సంవత్సరమున ఆంధ్రాబ్యాంక్ లిమిటెడ్‌కు (అడిటు కాబడి) రు 4,09,144-4-6 ల నికరలాభం కలిగినది. 1945 వ సం॥ కు వచ్చ లాభము రు. 2,76,870-4-4 లు, 1944 వ సం॥ కు వచ్చిన లాభం రు. 1,18,146-6-0 లు. 1945 వ సం॥ పు లెక్కలలోని లాభాలు ఫార్వర్డుచేయబడిన రు 4,701-0-0 లు కలుపుకొనగా, ది 31-6-46 తో అంతమైన ఆరు నెలలకు వాటాలపై 6% వడ్డీ ఇవ్వబోయి డివిడెండునకు, రాబడివన్నె లేకుండెనాయనపరి 2% వడ్డీసును కలిపి రు 52,010-13-6 లు, రిజర్వు ఫండుకు బదిలీచేయ ది రు. 10,000 లు, డివిడెండ్ ఈక్వలైజేషనుఫండుకు బదిలీచేసినది రు. 10,000 లు, బ్యాంకు ఉద్యోగులకు బోనసుగ్రాంటు మినహాయించగా ఫైనల్ అప్రాప్రియేషనుకు మిగిలిన మొత్తం రు. 2,79,931-7-5 లు.

ఉబ్బసము

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన "లక్ష్మణభూతి" ఉబ్బసమును ఒక మోతాదులోపోగొట్టును. 5-2-47 పూర్తిమనారు తినుకోవలెను. తాలులు ఇంగ్లీషులో వ్రాయుడు.

MAHATMA SREE JANAKI SEWASHRAM,
Chitrakot, U. P.

ప్రకటన

ఇండస్ట్రీస్ & కామర్సు డిపార్టుమెంటు

మద్రాసులోని స్కూల్ ఆఫ్ ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్సులో యీ దిగువ పేర్కొనబడిన యుద్యోగములకు అర్హతల అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

జనరల్ డ్రాయింగులో ఒక అసిస్టెంటు ఇన్‌స్ట్రక్టర్	నెల 1 కి జీతము రూ 70-7½/2-100-10/2-150
కొయ్యపనికి ఒక హెడ్డు టీచరు	నెల 1 కి జీతము రూ 100-10/2-150
ఎక్ గ్రేవింగు, డిజైనులు గీయుట దానికి ఒక్కొక్కటి చొప్పున ఇద్దరు టీచర్లు	నెల 1 కి జీతము రూ 70-7½/2-10/2-100.

యోగ్యతలు:—మద్రాసు ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్సు స్కూలులో కాని లేక మేయిలర రికగ్నైజుడు స్థానాని, ఆయా సబ్జెక్టులో మొదటితరగతి డిప్లొమా (Diploma) కలిగియుండి, దానికి సంబంధించిన విషయములలో 1947 జనవరి 14 వ తేదీ ఫోర్టుసెంట్ జార్జిగెజెట్‌లో ప్రకటించిన నోటిఫికేషను ప్రకారము స్వకీయ అనుభవము (Practical Experience) కలిగియుండవలెను. వయస్సు 1-7-1946 నాటికి 30, 24 సంవత్సరములకు మించియుండరాదు. గెజటు ప్రకటనలో కోరబడిన పూర్తి వివరములతో దరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు మద్రాసుకు 30-1-47 తేదీ మించకుండా పంపవలెను. దరఖాస్తుతోపాటు రు 10/-ల లైబ్రరీ లేదా బ్యాంకు డ్రాఫ్టు గూడ కలిపివంపవలెను.

వి. ఖలీల్,
డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, మద్రాసు.

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు తగిన మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలోను, ధారాళమైన మరగులపై ఏజంట్లు కావలెను.

వివరములకు

ఎస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,
రీజనల్ ఏజంట్లు,
బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
యెస్ప్లనేడ్, మద్రాసు.

రేషన్ చేయబడని విశేషమైన ఆహారము



ఆహారము కొరతయైన ఈ రోజులలో విశేషమంతటా స్కాట్స్ ఎమల్షన్‌ను టానిక్కుగా చేర్చి తమ ఆహారక్రమములో కూడా దానినిగా పేర్కొంటారు. స్కాట్స్ ఎమల్షన్ కలుపబడిన మలభమగా తీర్చబడు కాడ్ లివర్ నూనెలో 'ఎ' మరియు 'డి' విటమినులు ఎక్కువగానున్నవి. ఇంతేకాదు, బలమును, నైతికస్థయిర్యమును చేకూర్చుటకయు కాల్షియం మరియు ఫాస్ఫొరస్ లవణములు వీటికి తోడుగా కలుపబడినవి. నేటినుండే స్కాట్స్ ఎమల్షన్‌ను పేర్కొనుటకు ప్రారంభించుడు.

స్కాట్స్ ఎమల్షన్

8 ఔన్సులు, 16 ఔన్సుల పీపాలలో అన్ని అరుదగు పెద్ద ఫార్మసీలలో అందుబాటులో

SCOTT'S Emulsion

హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్లు ఇండియన్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్

Copyright Scott & Bowne Ltd.

24 1 47 శుక్రవారం ప్రారంభం

శ్రీ కృష్ణవేణి ★ అంజలీదేవి నటించిన

"గొల్లభామ"

డైరెక్టరు: సి. పుల్లయ్య.

బెజవాడ: మారుతి | విశాఖపట్టణం: పూర్ణా | రాజమండ్రి: మినర్వా
కాకినాడ: మినర్వా | గుంటూరు: గాంధార్వ్ | కర్నూలు: రామకృష్ణ
బళ్లారి: ముబారక్

(చమిరియా రిలీస్)

Distributors except for Nizams and Mysore:
CHAMRIA TALKIE DISTRIBUTORS,
MADRAS — BEZWADA — GUNTAKAL — SECUNDERABAD

యు. ఎస్. ఏ. నుండి ఎటుల్ మెయిల్‌లో చిన్న పెద్ద మొత్తములు

ఎవర్ షార్ప్ ఫౌంటెన్ కలములు, పెనిసిల్ సెట్లు, పాత న్యూస్ పేపర్లు, ప్లాస్టిక్సు దిగుమతి చేసికొనండి.

ఖచ్చితమైన షిప్‌మెంట్లు:

పెనిసిల్లు, చాక్ - ఖరీదుగల ఫౌంటెన్ కలములు, కర్పూరము, లైటరులు మున్నగువానికి చిన్న యిన్‌డెంటులు.

ASHER & COMPANY
Vadgadi, Bombay 3.

గడీ స్టాపు:

కంపాస్, డ్రాయింగుపిన్నులు, ఫౌంటెన్ పెన్, పెన్సిల్లు, కర్పూరము

ఉబ్బసం మందు

ఉబ్బసంతో బాధపడు అనేకులకు అత్యుత్తమ రెమిడి. 5-2-47 వారి మనారు ఒక మోతాదు తీసుకుంటే ఉబ్బసం వచ్చుటకు కారణాలు యింగ్లీషులో వ్రాయవలెను.
Narbadeswara Ayurvedic Ashramam,
CHITRAKOT (P. O.) U.P.

ఫొటో సామానులు
తెలుగు జిల్లాలకు
మూర్తి అండ్ కో.,
కాళేశ్వరరావు మార్కెట్, బెజవాడ

దైవసహాయం

ఎవరు తెలుసు తిమిరు, తిమి ఆశీర్వాదములకు, తిమిదేశ్యములకు తోడ్పడెదరో వారికి భగవంతుడు తోడ్పడును. అది ఒక అణా అయినా, రూపాయ అయినా సరే.

కొద్దిమొత్తము కూడబెట్టు విధానము దానిని భద్రముగా పెంచుటకు ప్రతి పదు పాయము నొసంగును. అంతేకాదు. మీ ధనమును అంతకు సగం హెచ్చించును.

1. ధరలను తగ్గులో వుంచటానికి
2. ద్రవ్యోల్బణం అరికట్టటానికి
3. ఆపదసమయంలో అక్కరకు అందించటానికి

కొద్దిమొత్తము కూడబెట్టు విధానము మీకు తోడ్పడును.

ధనసంచయం భద్రత బలమును ఒనగూర్చును

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు కొనండి

తపాలాఫీసులలోగాని, గవర్నమెంటువారిచే నియమించబడిన అధికార నియుక్తులను ఏజెంట్లవద్దగాని, సేవింగ్స్ బ్యూరోలలోగాని వీటిని సంపాదించవచ్చును

P.N.S.O. MADRAS: N. S. 23

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7. Thambu Chetty St., G. T., Madras

త్యాగబ్రహ్మశతవార్షికం

(శేష తేది తరువాయి)

ఉత్సవప్రతిష్ఠ, పరిమళార్చనక్రమాలు జరపడానికి ముందివెలవూ ఏర్పాటు చేయబడినవి. కేంద్రస్థానం ఏర్పాటుచేయబడినది. ఆస్థానవిద్వాంసులు వారి ఉపపట్టాలతోనూ, విద్వాన్ నాయకులకు, గ్రామస్థులకూ వందనవాక్యాలతోనూ సభ ముగిసింది.

రాత్రి శ్రీ త్యాగరాజ కీర్తనలవారి పటమును ఉత్సవబండిపైన ఊరేగించారు. అనేకమంది నాగస్వర గాయకులు ఊరేగింపులో పాల్గొన్నారు. (ప్ర. వి)

రాజమండ్రి ఉత్సవాల సమాప్తి

రాజమహేంద్రవరము, జనవరి 16: ఆంధ్రగాన కళాపరిషత్తువారు ఏర్పాటు చేసిన శ్రీ త్యాగరాజ శతవార్షికవర్ధంతి ఉత్సవములు 15 జనవరితో ముగిసినవి. 15 వ తేదీ ఉదయము సంగీత విద్వాంసుల సభ జరిగింది. శ్రీ విస్సా అప్పారావు పంతులుగారు అధ్యక్షత వహించారు.

శ్రీయస్. శ్రీరాములుగారు నాదబ్రహ్మోపాసనను గురించి ఉపన్యసించారు. నేదక్షవృత్తి గానమునుగురించి శ్రీ యస్. తిప్పా తోట్యశులుగారు ఉపన్యసించారు. శ్రీ వారణాశి బలరామయ్యగారు "త్యాగరాజు భక్తుడు" అను విషయమునుగురించి ఉపన్యసించారు. ఆంధ్రదేశములో సంగీత విద్వాంసులు పడుతున్న యిక్కట్టుల గురించి పలువురు ఉపన్యసించారు.

ఆంధ్ర బాలశాలికలకు కర్ణాటక సాంప్రదాయము ననుసరించి చక్కని సంగీతమును నేర్పుటకు ఆంధ్రగాన కళాపరిషత్తువారు రాజమండ్రిలో ఏర్పాటులు చేయగలరనీ, యీ సందర్భములో ఆంధ్రులెల్లరు తోడ్పడవలసినదని అధ్యక్షులు కోరినారు.

'సంగీతశాస్త్రము—త్యాగరాజు' అను విషయమును గురించి శ్రీ పి. చలమయ్య శాస్త్రిగారిని, 'కర్ణాటక సంగీతము—దానిని అభివృద్ధిపరచుట ఎట్లు' అను విషయమునుగురించి శ్రీ కాండ్రేపల జగన్నాథగోపాలరావు గారును ఉపన్యసించారు. సంగీత పాఠశాలలో నేర్పవలసిన విషయములు గురించి ఆంధ్రగానకళా పరిషత్తువారు తయారుచేసిన గ్రంథాలికను సభలో చదివారు.

సంగీత పాఠశాల వార్షికోత్సవము

ఆంధ్రగాన కళాపరిషత్తువారు స్థాపించిన సంగీతపాఠశాలయొక్క ద్వితీయ వార్షికోత్సవము 15 తేదీ సాయంకాలము జరిగెను. శ్రీమతి రుక్మిణీలక్ష్మీపతిగారు సభకు అధ్యక్షత వహించి సభయందెసగు. కాని వారు కారణాంతరములచే రాజాలనందున శ్రీవిస్సా అప్పారావుపంతులుగారు అధ్యక్షత వహించారు. పాఠశాల వారు ఏర్పాటుచేసిన సంగీత పోటీపరీక్షలలో నెగ్గిన వారికి బహుమతులిచ్చారు.

బహుమతులపుగాను పరిషత్తువారు 240 రూ ఖర్చుపెట్టారు అందు 116 రూ ఖర్చుగల జమాందారు శ్రీ తు. వి. ఆర్. యస్ ప్రకాశరావుగారిచ్చారు. శ్రీయుతులు వారణాశి బలరామయ్యగారు, ఈదర నాగరాజు, పోలవరపు రామచంద్రరావుగార్లు జడ్జీలుగా పని చేశారు.

తర్వాత, శ్రీ త్యాగరాజస్వామివారిని ఇరించి మైసూరు సంస్థాన విద్వాంసులు సంగీత కళాధి శ్రీ కె. వాసుదేవాచారిగారు వ్రాసిన కీర్తనను శ్రీయుతులు వి. వి. కృష్ణమణి, జి. శివశంకరగార్లు పాడిరి.

పిమ్మట శ్రీ అరవ ఆదినారాయణమూర్తిగారు శతవార్షిక ఉత్సవములు జయప్రదముగా జరుగుటకు తోడ్పడిన శ్రీ కాండ్రేపల జగన్నాథగారికి, వారికనుగుణనికి వందనములర్పించారు.

అనంతరం, శ్రీయుతులు వ్యాసకవి వెంకటస్వామినాయుడు, వి. వి. శేషగోపాల్, వి. వరదరాజ అయ్యంగార్లు కచ్చేరీలు చేశారు. (స్వ. వి)

నూజివీడు

నూజివీడు, జనవరి 17: స్థానిక లలిత కళాపరిషత్తువారి యాజమాన్యాన నిన్న శ్రీ త్యాగబ్రహ్మ శతవార్షిక వర్ధంతి ఉత్సవము జరిగింది. ఉయ్యూరు కుమారరాజా అధ్యక్షత వహించారు. శ్రీ పెరుకపల్లి బుచ్చిరామయ్యగారు త్యాగబ్రహ్మ జీవితమును గురించి ఉపన్యసించారు. శ్రీ జొన్నలగడ్డ వృత్యంజయశర్మగారి కుమార్తె విజయలక్ష్మి కుమారిగారి పాటకచేరీ జరిగింది. స్వ. వి.

కోరుకొండ

కోరుకొండ, జనవరి 16: స్థానిక జైన్ యువజనసంఘ కార్యాలయంలో నిన్న శ్రీ పి. ఎస్. వి. కె. భగవానులుగారి అధ్యక్షతను త్యాగబ్రహ్మ శతవార్షిక వర్ధంతి ఉత్సవము జరిగింది. శ్రీయుతులు టి. కె. వి. రంగాచార్యులు, ఆర్. వి. పెండ్యాల, ఎస్. వి. ఎల్. నరసింహాచార్యులుగార్లు త్యాగరాజు వీరాదర్శమును గురించి, ఆయన సంగీతసాహిత్యప్రావీణ్యమును గురించి ఉపన్యసించారు. శ్రీ ఎం. నరసింహాచారిగారి పాటకచేరీ జరిగింది.

విశాఖపట్టణం

విశాఖపట్టణం, జనవరి 16: స్థానిక శ్రీ విజయ త్యాగరాజ సంగీతసభ పక్షాన 11, 12 తేదీలలో శ్రీ కె. వి. రత్నంగారి అధ్యక్షతను త్యాగబ్రహ్మ శతవార్షిక వర్ధంతి ఉత్సవము జరిగెను. శ్రీ దివాకర్ల వెంకటావధానిగారు త్యాగరాజ ప్రశంసా పంచరత్నాలు చదివారు. డాక్టర్ శ్రీ పాద పినాకపాణిగారు త్యాగయ్య సంగీతములోని ప్రత్యేకతను గురించి ఉపన్యసించారు. కే. లక్ష్మీనారాయణ, పిడపర్తి వెంకటనారాయణ, హెచ్. వి. విశ్వనాథం, శ్రీపాద పినాకపాణిగార్లు త్యాగరాజ కృతులు పాడారు. టి. ఎస్. సెల్వకుమారస్వామిగారు వేణుగానం చేశారు. 12 న శ్రీ వాసా సాంబశివరావు, కృష్ణమూర్తి సోదరుల వీణాగానములు జరిగాయి.

అభ్యుదయ రచయితల సభ

సాహిత్యాభ్యుదయానికి ప్రముఖుల సూచనలు

చెన్నపురి, జనవరి 20: ఆంధ్రరాష్ట్రం ఏర్పడేటప్పటికి ఆంధ్రకవుల స్థితి గానుపడనిది. శ్రీదేవులపల్లి కృష్ణశాస్త్రిగారు నిన్న సాయంత్రం ఆంధ్ర అభ్యుదయ రచయితల సమావేశములో మాట్లాడుతూ సప్తగిరి శ్రీ పిలకా గణపతిశాస్త్రిగారి అనుసరిక రచనలగూర్చి మాటలాడిరి. శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రిగారు సాహిత్య అభ్యుదయమన్నదాన్ని జాగ్రత్తగా నిర్ధారించవలసి యున్నదనీ, ఉత్తమ సాహిత్యాన్ని తయారు చెయ్యవలెననియు చెప్పిరి.

శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులవారు ఆధునిక రచనలలో చాలాభాగము అధమస్థితిలో ఉన్నవనియూ, రచనల ఉత్తమస్థితికి తెచ్చినగాని తెలుగుసాహిత్యమునకు మోక్షము లేదనియూ, ఒక మహాకావ్యము సృష్టింపవలెననియు నుడివిరి.

శ్రీ పనుద్రాల రాఘవాచార్యులవారు సినిమాలు ప్రజాసాహిత్య ప్రచారానికి ఎంతగానో తోడ్పడగలవో తెలిపి మార్పుకోటివా, కోరకపోయినా వచ్చితీరుననియు, ఏమి మార్పు చేసినా తెలుగు నుడికారము, తెలుగుచరిత్ర, తెలుగు సంస్కృతికి మొప్పుకు రాకుండా చేయవలెననిరి. నేటి ప్రజాహిత జీవనమును ప్రతిబింబించే రచనలను వ్రాసిన తప్పక సినిమావారు వాటిని బొమ్మలుగా తీసి ప్రజలకు విద్య గరపుటలో తోడ్పడగలరనిరి.

శ్రీ సిడుగు వోలం వెంకట్రావు ఎ. నరసింహశర్మగారలు గూడా సాహిత్యమును గూర్చి మాట్లాడిరి.

అధ్యక్షులు న్యాయమూర్తి రాజమన్నారుగారు తుదివచనములలో సభలు జయప్రదము చేయుటకు తోడ్పడిన కవులకు ప్రతినిధులకు అభినందనముల తెలిపిరి.

తెలికచర్ల వెంకటరత్నంగారు విశ్వవిద్యాలయంవారు వ్యావహారిక భాషను ఆదరించవలెననిరి.

బెజవాడలో రేడియోస్టేషను స్థాపించవలెననియు, సైగల్ మరణమునకు సానుభూతి తెలుపుచునూ ఏలూరులో పట్టణ అభ్యుదయ రచయితల సమావేశము జరుపవలెననుటకు గర్హించుచునూ తీర్మానములు చేసిరి.

'ఏమి మగవాడు' 'పరివర్తన' అను నాటకములను ప్రజానాట్యమండలివారు ప్రదర్శించిరి.

నూత్న సంవత్సరమునకు ఈ క్రింది కార్యవర్గము ఎన్నుకొనబడెను. శ్రీ చ. పిచ్చయ్య ప్రధాన కార్యదర్శి, ప్రయాగ కోదండ రామశాస్త్రి, కొమర్రాజు, విశ్వనాథరావుగారలు సంయుక్త కార్యదర్శులుగను 22 గురు సభ్యులుగల కార్యసంఘము నియమింపబడెను.

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 20

పేరుపెనగ: (రకి) కా 1-8 ఎక్సు బోనస్ 8 డ్డంగులు) క్రొత్త పంట కాకినాడ (సిల్వటాప్సుతో) తక్కు కంట్రోల్ రూ. 80-13-0.

పేరుపెనగపూవు: ఇంగ్లీషుకాంటి (500 కాయలు) 1-8 పాత్రపంట 230-0-0 220-0-0 ఎక్సు పెల్లా (సిల్వటాప్సుతో పజో) తుదకు, "బజారు పెల్లా" 230-0-0.

కొంకాయపూవు 88 కాయలు గలదెట్టా... తుదకు పెంట్ డిలైటరి ఎక్సు పెల్లా ఇంగ్లీషుకాంటి 500 కాయలు గలది రు 290-0-0 295 0-0 చక్కెర "పూపాట్" 58-5-9, 9 మణుగులు "పగొలి" 64-2-9.

అంగారు - పండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పరగను 1 కి నిద్వర్ధ బొమ్మ పెల 57-8-0 పెట్లాబంగారు తులం 105-8-0 మూసబంగారు 104-4-0 సీమ పండి తులకు 100 కి (రకి) 155-0-0 తులం పండి 1 కి 1-9-0.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లిమిటెడ్.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారల్లు ప్రకటించునారు:

1946 డిసెంబరు 31 వ తేదీతో అంతమైన సం॥ము (ఆడిటుకు లోబడి) ఈ బ్యాంకుకు, 1945 వ సం॥ నుండి బ్రాట్ ఫార్వర్డు చేయబడిన రు. 18,11,913/0/9 లు కలుపుకొని రు. 1,62,22,535/5/9 ల నికరలాభము కలిగినది. ఈ సొమ్మును క్రింద తెల్పిన విధమున వినియోగించుటకు డైరెక్టర్లు తీర్మానించినారు

డివిడెండు 12% చొప్పున అనగా అబ్బాయ్ చేయబడిన షేరు 1 కి రు. 1-8-0 ల చొప్పున రాబడి వస్తు తగలని అడ్వాన్సు ఇంటరిం బోనసు రు. 15,70,050-0-0

కంటింజెన్సీ ఫండుకు ట్రాన్సఫరు చేసినది. రు. 10,00,000-0-0

వస్తుతకుగాను ఏర్పరచిన మొత్తము రు. 50,00,000-0-0

ఉద్యోగులకు బోనసు రు. 11,00,000-0-0

రిజర్వుఫండుకు ట్రాన్సఫరు చేసినది రు. 55,00,000-0-0

మరు సం॥పు లెక్కకు తీసికొనినది రు. 20,52,585-5-8

1,62,22,585-5-8

బ్యాంకు రిజర్వుఫండునుండి షేరు 1 కి రు 25 ల చొప్పున పూర్తిగా చెల్లింపబడిన 2,10,000 కొత్తషేర్లు, షేరుహోల్డర్ల రిజిస్టరునందు ది 1-6-47 న ఉన్న షేరుహోల్డరులకు జారీచేయుటకు డైరెక్టర్లు తీర్మానించినారు. అయితే దేని పాతషేరుకు ఒక కొత్తషేరు చొప్పున జారీ చేయబడును. కొత్తషేర్లు ది 1-7-1947 నుండి డివిడెండుకు తెక్కకు వచ్చును. ఇందుకు అవసరమగు తీర్మానమును ప్యాసుచేయుటకు డైరెక్టర్లు ఒక అసాధారణ వార్షికసభ్య సమావేశము జరుపగలరు. ఈ తేల పెట్టిన కొత్త ఇన్సూ మూలధనము హెచ్చింపుకు కేంద్రప్రభుత్వము అనుమతించుటకు లోబడియుండును.

కావలెను

చౌకరకపు సిగరెట్లు, నిప్పుపెట్టెలు, పుబ్బాలు, తలనూనెలకు ఏజెంట్లు కావలెను. పుచ్చులకు, మరుగులకు, 1947-వ సం॥పు ఉచితక్యాలెండరుకు వ్రాయుడు:
FEDERAL INDUSTRIES,
No. 330, Lahore. "2 (2-33)

నోటీసు

కాకినాడ ప్రిన్సిపల్ సబార్డినేటు జడ్జీ కోర్టులో
O. P. 1 of 1947

పిటిషనరు:-బాదం పీరవలీల సుబ్బమ్మ కాకినాడ.

యెదిరి

రెస్పాండెంట్లు:-1 బాదం జయలక్ష్మి 2. బాదం అన్నపూర్ణ 3 బాదం దయ కుమార్ నాథ్ కాకినాడ.

పిటిషనరు భర్త లయిన బాదం జగన్నాథరావు చనిపోయినందున ఆయనకు The India Globe Insurance Company. Ltd, Bombay. కంపెనీవారిచ్చినట్టి రాలసిన భీమాసొమ్మును రాబట్టుకొనుటకుగాను Succession certificate ను ఇప్పించమని కోరుచూ పై నెంబరున పిటిషను పిటిషను దాఖలుచేసియుండియున్నందున అందువిషయమై ఎవరికైనా ఆక్షేపణలున్నయెడల 7-2-1947 తేదీని పగలు 11 గంటలకు పై కోర్టువారియెదుట హాజరయి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల వారలపరోక్షమందు విచారించి తీర్పు చేయబడునని తెలియచేయనైనది.

మకాం కాకినాడ, 15—1—47. } పి. తిండా వెంకటసుబ్బారావు, పిటిషనరు తరపున వకీలు.

సౌత్ ఇండియన్ రైల్వే.

1-1-47 నుండి 31-12-47 వరకు 12 నెలలు కాలగా మిగిలిన ఎంజిన్ బూడిద, ½ అంగుళాలైనవి తప్ప మిగిలినవి బొగ్గుకణికలు కొనుటకు టెండరు కోరబడినది.

అనుకొనని కారణమువల్ల, పై టెండరులు తీసుకొనుతేదీ 30-1-47 కు వాయిదా వేయబడినది. ఇదివరకు తెలిపినట్లు 30-1-47 గురువారము మ॥ 12 గంటలోగా చేరునట్లు, గోల్డెన్ రాక్‌లోని ఎస్. ఐ. రైల్వే చీఫ్‌మెకానికల్ ఇంజనీరుగారికి నీలుచేయబడిన కవరులో టెండరులను పంపగలందులకు టెండరుదారులు కోరబడుచున్నారు.

మదనకామేశ్వర లేహ్యం

ఇది మేహమును, విశ్చాకు, విస్ఫుటము, అల్పవీర్యము, శీఘ్రస్ఖలనము మొదలగువాటిని అరికట్టి, మంచి బలమును వీర్యవంతత్వమును కలిగించుటలో అద్భుతమైనది. 2 రూపాయల విలువ.
30 తులముల డబ్బా రు 2/- పోస్టేజి ప్రత్యేకము

ఏ. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదమందిరం, పెరిదేపి (నెల్లూరుజిల్లా.)

18 CT. ROLLED GOLD
GUARANTEED FOR 10 YEARS
NK BRAND

బజారులో కొనకండి అన్నిటికన్నా నాణ్యములోను, మన్నికలోనూ ఉత్తమమైనవి. అన్నిరకాల అభిరుచులకు తగిన డిజైనులు.

ప్రతినిధులు లేని ప్రదేశములలో ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను.

మరణులకు, పవిత్రమైన ఉపనీత కటాంగాలు యీక్రిందివారికి వ్రాయుడు:
N. KRISHNAPPAIA & Co.,
Kadri Road MANGALORE. (S. I.)

ఉన్మాదమునకు

డా॥డబ్లియు. పి. రాయ్, ఎల్. ఎం. ఎస్. గారి సిద్ధవరము
ఆరోగ్యపరమ

[illegible]

S.C. ROY & CO.
Manufacturing Chemists
167/3 Cornwallis Street, Calcutta

కవిత్వగాన ఆనందము

ఎలుగడ గారి పద్యసారే కాని, దాకుంతలము గానము చేయుంటు నాగరంగా లదుగుడు. (వంగనామము రామచంద్రరావు, గ్రామీణేట, గుంటూరు.)

ఆటోమాటిక్ అలారం పిస్టల్



దొంగలను, దోపిడీ గాండ్రను, అడవి మృగములను బెదరించుటకు. వేటకు, నాటకములకు పనికివచ్చును. లైసెన్సు అవసరం లేదు. ఒకసారి 6 గుండ్లు పేలును. ఖరీదు రు 12/-లు స్పెషల్ రు 15/- లు. ప్యాకింగు పోస్టేజి వేరు. నచ్చకపోతే ఖరీదు వాపసు.
STANDARD WATCH CO.,
P. B. No. 11419, Calcutta (A.M.)

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు. సెగ, నవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కాదలాగు ఉచితం. జి.వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డు) గోపాలపురం. తూర్పుగోదావరిజిల్లా.

మంచి క్షౌరము

జిలెట్ మీద ఆధారపడి యుండును.



ఎందువల్లనగా గిలెట్ వారి బ్లేడులను దిగువలక్షణములతో తయారుచేయుదురు

- గట్టిదనము: అదనపు గట్టిదనమువల్ల అంచులు యెక్కువ పదునుగా వుండి. శీఘ్రముగా, సుఖముగా క్షౌరముచేయును.
- ఎక్కువపదును: బ్లేడులోని అధికమైన పదునువల్ల, అది మెత్తగా ఉల్లాసప్రదముగా క్షౌరముచేసి ఆ విమ్మట సౌఖ్యదాయకముగా నుండును.
- ఎక్కువబలము: బ్లేడులోని బలిష్ఠత యనగా అల్పవ్యయ క్షౌరము ఒకేబ్లేడువలన బహుపర్యాయములు క్షౌరసౌలభ్యమునని అర్థము.

నేడే ఒక ప్యాకెట్ బ్లూజిలెట్ బ్లేడులను కొనుడు.